



జైలు భోజనం ఓకే..

ఖైదీలకు పెట్టే భోజనం ఎలా ఉంటుందో చూసే అధికారులు ఎంత మంది ఉంటారు.. ఎందుకంటే తప్పు చేశారు. . శిక్ష అనుభవిస్తున్నారని వదిలేస్తారు.. అయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి మాత్రం అలా అనుకోలేదు..బుధవారం ఆమె కేంద్ర కారాగారం, మహిళా ప్రత్యేక కారాగారాలను సందర్శించారు. నదుపాయాలను పరిశీలించారు. వారికి పెట్టే భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలకు డీఎల్ఎస్ఏ ద్వారా కల్పించే ఉచిత న్యాయ సహాయాన్ని వివరించారు.

- రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి

బస్‌లు..రెడీ!


బస్ కండీషన్ పరిశీలిస్తున్న జిల్లా అధికారి

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తున్నందున బస్సులన్నింటినీ ఫిట్‌గా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ జిల్లా అధికారి వైఎస్ఎన్.మూర్తి అన్నారు. రాజమహేంద్రవరం డిపోలోని బస్సులను బుధవారం తనిఖీ చేశారు. రోడ్డు టెస్టుల కోసం బస్సులన్నింటినీ రోడ్డుపైకి తీసుకెళ్లడం జరుగుతుందని, ఏ విధమైన సాంకేతిక సమస్యలున్నా దాన్ని వెంటనే సరిచేయిస్తామన్నారు. జిల్లాలోని నాలుగు డిపోల్లో ఆర్టీసీ బస్సుల కండీషన్ సరిచూసుకోవాలని, ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు.

ఏం బాబూ..అంతా ఓకేనా!



పోసిబాబు ఇంట్లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

తాళ్లపూడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : దత్తత తీసుకోవడం అంటే డబ్బులిచ్చి వదిలేయడం కాదు.. వారి యోగక్షేమాలు తెలుసుకోవడం..అవసరమైన సాయం చేయడం..ఇదీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట.. సీఎం చంద్రబాబు సందర్భంగా పీ4 కార్యక్రమంలో కలెక్టరు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో చర్మకారుడు సనమండ్ర పోసిబాబు కుటుంబాన్ని దత్తత తీసుకున్న సంగతి విదితమే.ఈ మేరకు బుధవారం ఆమె పోసిబాబు నివాసానికి వెళ్లి మాట్లాడారు.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. నివాస నిర్మాణం, ఉపాధి అవకాశం కోసం సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. గృహ నిర్మాణ పనులు ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేసి అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ములపర్తి సుజాత గృహ పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ ఎస్.భాస్కరరెడ్డి, డీఈ టి.శేఖర్ బాబు,తహశీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, ఆర్ఐ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు చెక్ అందజేస్తున్న డ్వామా పీడీ

సాయుధ దళాలకు ఉపాధి కూలీల విరాళం

రాజమహేంద్రవరంరూరల్,జూలై 23 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలో 35,400 మంది ఉపాధి హామీ కూలీలు సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళం ఇవ్వడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.2.20 లక్షల చెక్కు, సైనిక్ సంక్షేమ నిధికి, ఉపాధి కూలీల తరపున సేకరించిన రూ.3.54 లక్షల చెక్కు డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వరావు అందజేశారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ కార్యకలాపాలు మరింత విస్తరించాలన్నారు. జిల్లా నీటియాజమాన్య సంస్థలో పనిచేస్తున్న 200 మంది అధికారులు, సిబ్బంది రెడ్‌క్రాస్ సొసైటీలో లైఫ్ టైం సభ్యత్వానికి రూ.2.20 లక్షలు చెల్లించినట్లు తెలిపారు. ఉపాధి జాబ్‌కార్డులు ఉన్న 35,400 మంది కూలీలు ఒక్కొక్కరు రూ.10 చొప్పున సైనిక్ సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళంగా ఇచ్చిన రూ.3.54 లక్షలు సైనిక సంక్షేమ అధికారి సత్యప్రసాద్‌కు అందచేశారు. దేశభద్రత కు ప్రాణాలర్పించే సైనిక కుటుంబాల కోసం ప్రతి ఏటా డిసెంబర్ 7న నిర్వహించే పతక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి విరాళాలు సేకరించి సాయుధ పతక నిధికి జమ చేస్తారని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. కార్యక్రమం లో ఏపీడీ బి.రామ్‌ప్రసాద్, డ్వామా డీబీ వో కె.రత్నకుమారి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి సత్యప్రసాద్ పాల్గొన్నారు.



తూర్పును.. సరి..చేస్తారా!

తెరమీదకు జిల్లాల పునర్విభజన

గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన పార్లమెంట్ నియోజకవర్గాల వారీ జరిగిపోయింది.. హద్దులు సరిచేయలేదు.. తూర్పుగోదావరి జిల్లాలో చూస్తే గోకవరం, పెదపాడు, ద్వారకాతిరుమల మూడు మండలాలకు అసెంబ్లీ నియోజకవర్గాలు వేరు.. జిల్లాలు వేర్వేరు.. ఈ నేపథ్యంలో సమస్య ఎవరితో చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతం అవుతున్నారు.. సరిచేయాలని డిమాండ్ చేస్తున్నారు..

- కొత్త జిల్లాలో సరిహద్దుల ఇక్కట్లు
- తూర్పున 3 మండలాలకు ఇబ్బంది
- అసెంబ్లీలు.. జిల్లాలు వేర్వేరు
- సమస్యలతో సతమతం
- ఇకనైనా సరిచేయాలని డిమాండ్
- ఏజెన్సీ జిల్లా పైనా తీవ్ర చర్చ

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాల పునర్విభజన అంశం మళ్లీ తెర మీదకు వచ్చింది.ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా సరిహద్దులు మారే అవకాశం ఉంది. 2022లో జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లా ప్రజలు అనేక డిమాండ్లతో ఆందోళనలు చేయడం తెలిసిందే. కానీ గత వైసీపీ హడావిడిగా పార్లమెంట్ పరిధిని జిల్లాగా నిర్ణయిస్తూ జిల్లాల పునర్విభజన చేసింది. అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను మూడు ముక్కలు చేసింది. తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ జిల్లాలుగా విభజించింది. కొత్త తూర్పుగోదావరి జిల్లాగా రాజమండ్రి, కొవ్వూరు డివిజన్లు కలిపి ఏర్పాటు చేసింది. అయినా సమస్యలు ఎదురయ్యాయి. గోపాలపురం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలను తూర్పుగోదావరి జిల్లాలో ఉంచి.. ప్రసిద్ధ వేంకటేశ్వరస్వామి దేవాలయం ద్వారకాతిరుమలను ఏలూరు జిల్లాలో కలిపారు. నాడు నియోజకవర్గ ప్రజలు సెంటిమెంట్‌గా భావించి తూర్పుగోదావరి జిల్లాలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. అయినా అలాగే ఉంచేశారు. అంతేకాక కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గోకవరం మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపారు. అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెదపూడిని కాకినాడ జిల్లాలో కలి పారు. దీనితో ఆయా మండలాల్లో వింత పరి స్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు, ఎంపీ వంటి ప్రజా ప్రతినిధులు ఒక జిల్లాకు చెందిన వారు కాగా.. కలెక్టర్, ఆర్డీవో, ఇతర అధికారులంతా మరొక జిల్లాకు చెందిన వారు.ఇక్కడ సమస్యలు పరి ష్కరించాలంటే ఎమ్మెల్యేలు,ఎంపీలు పొరుగు జిల్లాల అధికారుల మాట్లాడాల్సిందే. నియో జక వర్గాల పునర్విభజన జరిగితేనే కానీ ఈ సమస్య పరిష్కారం కష్టమే. ప్రస్తుతం జిల్లాల పునర్విభజన అంశం తెరమీదకు రావడంతో ఆయా సమస్యలతో సన్నద్ధమవుతున్నారు.

అంతటా అయోమయం

తూర్పుగోదావరి జిల్లాలో గోదావరికి పశ్చిమ గట్టు వైపు ఉన్న కొవ్వూరు డివిజన్, తూర్పు గట్టు వైపు ఉన్న రాజమండ్రి డివిజన్ ఉంది. కానీ ప్రజలు మొదట్లో ఈ రీజన్ తీసినా ప్రస్తుతం అలవాటయ్యారు. రాజమహేంద్రవరం జిల్లాగా, కాటన్ జిల్లాగా మార్చాలనే డిమాండ్ ఉంది. ఇక మండపేట నియోజకవర్గాన్ని అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కలపడాన్ని అక్కడ ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యతిరేకించారు. అమలాపురంలోని కలెక్టరేట్‌కు వెళ్లాలంటే చాలా దూరం.అదే రాజమహేంద్రవరం కలెక్టరేట్‌కు రావాలంటే దగ్గర. ఇక గోపాలపురం నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో కలపాలనే ప్రచారం కొందరు చేయడం గమనార్హం. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం, చింతూరు డివిజన్లు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలపడంతో గిరిజన ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో ప్రతిపక్షనేత హోదాలో నారా చంద్రబాబునాయుడు ఇక్కడి ఏజెన్సీ మండలాలన్నీ కలిపి ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో రంపచోడవరం లేదా పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. పోలవరం ప్రత్యేక జిల్లా లేకపోతే పోలవరం ప్రాంతాన్ని రాజమహేంద్రవరంలో కలపడమే సముచితంగా ఉంటుందనే వాదన ఉంది. స్పిల్‌వే ఒకటే ఏలూరు జిల్లాలో ఉంది. ప్రధాన గోదావరి, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్, పవర్ ప్రాజెక్టు అన్నీ తూర్పు గోదావరి జిల్లా ఒడ్డువైపు ఉండడం గమనార్హం. కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్వి భజన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరమీదకు తేవడంతో పాటు, మంత్రుల ఉపసంఘం ఏర్పాటు చేయడం, ప్రజాభిప్రాయాలు తీసుకో వాలని స్పష్టం చేయడంతో ప్రజల్లో మళ్లీ చర్చ మొదలైంది. 2022లో కొత్త జిల్లా ఏర్పడినా కొన్ని శాఖల విభజన ఇంకా పూర్తి కాలేదు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉండడం గమనార్హం.జిల్లా పరిషత్ ఉమ్మడిగానే ఉంది.ఉద్యోగుల బదిలీ లు, పదోన్న తులు ఉమ్మడి జిల్లాల అధికా రులపై ఆధారపడాల్సి వస్తుంది.దీంతోప్రజలు మార్పులు కోరుతున్నారు.


చాగల్నాడు ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేసి పరిశీలిస్తున్న మంత్రి రవికుమార్, ఎమ్మెల్యేలు గోరంట్ల, నల్లమిల్లి, బత్తుల, రుడా చైర్మన్ బీవీఆర్

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్

రాజమహేంద్రవరం రూరల్/రాజానగరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు సమీపంలోని చాగల్నాడు ఎత్తిపోతల పథకం నుంచి మంత్రి రవికు మార్‌తో కలిసి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం సాగునీటిని విడు దల చేశారు. తొలుత గోదావరి నదీమ తల్లికి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి హారతులిచ్చారు. అనంతరం స్విచ్చాన్ చేసి నీటిని విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లోని రంగంపేట, కోరుకొండ, రాజానగరం మండలాల పరిధిలో 6,250 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. చాగల్నాడు మొదటి దశ నుంచి లీడింగ్ చానల్ ద్వారా కోలమూరులోని రెండో దశకు అక్కడి నుంచి మరో లీడింగ్ చానల్ ద్వారా పాలచర్లలోని మూడో దశకు చేరుకుని అక్కడి నుంచి కాలువ ద్వారా పంట పొలాలకు చేరుకుంటుందన్నారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకం మొదటి దశలో ప్రస్తుతానికి ఒక పంపు మాత్రమే పనిచేస్తోందని, మిగిలిన వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపడ తామన్నారు.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ చాగల్నాడు ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు సాగునీరందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బీవీఆర్.చౌదరి, జలవనరులశాఖ ఈఈ కె.వెంకటేశ్వరరావు, డీఈ పి.పురుషోత్తం దొర, ఏఈ పి.సత్యనారాయణ, కాలువ చైర్మన్ అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మళ్లీ వరద గోదారి

గోదావరికి మళ్లీ వరదొచ్చింది.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో అంతకంతకూ పెరుగుతుంది.. ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ మేరకు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి బుధవారం 2.38 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు.

6



అధికంగా యూరియా వాడొద్దు

'పొలం పిలుస్తోంది'లో జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు


రైతులకు సూచనలు చేస్తున్న మాధవరావు

నిడదవోలు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రైతాంగం విచక్షణారహితంగా అధిక మొత్తంలో యూరియా వాడుతున్నారని.. దీని వల్ల పంటకు లాభం కంటే నష్టమే ఎక్కువ చేకూరుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.ఖరీఫ్‌లో వరి పంటకు 75 కిలోల యూరియా సరిపోతుందని దీనిని మూడు దఫాలుగా వేసుకోవాలన్నారు. కానీ రైతులు వరి చేలల్లో నీరు ఉన్నప్పుడు యూరియా వేయడం ద్వారా అధికశాతం ఆవిరి రూపంలో, నీటి ద్వారా వృథాగా పోతుందన్నారు. యూరియాను బురదలో మాత్రమే చల్లి 24 గంటల తరువాతే నీరు పెట్టుకోవాలన్నారు. పశువుల పెంట, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు వంటి ఎరువులు వాడి యూరియా వినియోగం తగ్గించుకుంటే పంట ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు తమ పంటను ఈ పంట నందు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.


రోడ్డు విస్తరణపై మాట్లాడుతున్న జేసీ

'ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి'

రంగంపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు త్వరిగతిన చేపట్టాలని జేసీ చిన్నరాముడు ఆదేశించారు.రంగంపేట తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏడీబీ రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం సంబంధిత కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులు, ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్షించారు.అనంతరం పెదరాయవరం, రంగంపేట గ్రామాల్లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులు ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్,ఆర్అండ్‌బీ అధి కారులు, రంగంపేట, రాజానగరం తహశీల్దార్లు కె.అనసూయ దేవి పాల్గొన్నారు.

నన్నయ వీసీకి సుబ్బుకృష్ణ అవార్డు

6

ఆగస్టు 6,7 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరంలో ఆగస్టు 6,7 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు నిర్వహించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో 31వ నగర మహాసభ జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షుడు కూండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కమ్యూనిస్టులకు కంచుకోట రాజమహేంద్రవరం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.రాజమహేంద్రవరం నగర కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నౌరోజీ, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.



అల ఆనందపురం!

పుర కార్మికుల జీతాలు పెంపు

స్పందించారు.. పెంచారు

మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించి వేతనాల పెంపుదలకు అంగీకరించారు. కేటగిరి-1 అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను రూ. 21,500 నుంచి రూ24,500కు, కేటగిరీ-2లో 18,500 నుంచి 21,500కి, కేటగిరి-3లో 15,000 నుంచి 18,500కి పెంచారు. వేతనాల పెంపు వల్ల కలిగే అదనపు భారాన్ని ఆయా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు తమ నిధులు నుంచి భరించాల్సి ఉంటుంది.

- 20 ఏళ్ల తరువాత పెంపుదల
- ఒక్కొక్కరికి రూ.3,500 లబ్ధి
- 730 మంది కార్మికుల ఆనందం
- అవుట్‌సోర్సింగ్ వర్కర్ల హర్షం
- మరో హామీ నెరవేర్చిన సర్కారు

పట్టణాలు, నగరాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సహా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మూడు కేటగిరిల్లో ఉన్న వర్కర్ల వేతనాలను రూ.3,500 చొప్పున పెంచి జీవో జారీ చేయడంపై కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో కీలకమైన ఇంజనీరింగ్ విభాగంతోపాటు వాటర్ వర్క్స్, వీధి దీపాల నిర్వహణ, కంప్యూటర్ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. ఈ విభాగాల్లో రెగ్యులర్ ఉద్యోగుల కంటే వీరి సంఖ్యే అధికం. తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ తదితర అంశాలపై ప్రజలకు మెరుగైన సేవలందడంలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతకాలంగా వీరి వేతనాలు పెరగలేదు. పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచినా ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారి వేతనాలను గత వైసీపీ ప్రభుత్వం పెంచలేదు. తమ వేతనాలు పెంచాలంటూ వీరు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం కూటమి నాయకులు గత ఎన్నికల సమయంలో వీరి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత జీతాల పెంపుతోపాటు ఇతర డిమాండ్లపై తగిన స్పందన లభించకపోవడంతో ఇటీవల ఆందోళనబాట పట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఇంజనీరింగ్ వర్కర్లు పిఠాపురంలో భారీ ప్రదర్శన జరపడంతోపాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు.

మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు

అప్కాస్ (ఏపీ అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్) పై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం వీరి డిమాండ్లను పరిశీలించి వేతనాలు పెంచాలని సిఫారసు చేసింది. దీనికి ప్రభుత్వం అంగీకరించి ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పీహెచ్ వర్కర్లకు తదుపరి కేటగిరి వేతనాలు వర్తింపజేయడం ద్వారా రూ.3,500 వరకూ పెంపుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఇంజనీరింగ్‌తో సహా వివిధ విభాగాల్లో ఉన్న మూడు కేటగిరీల నాన్ పీహెచ్ వర్కర్లకు వేతనాల పెంచడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు.

730 మంది కార్మికులు


కాకినాడ జిల్లాలో కాకినాడ కార్పొరేషన్, పిఠాపురం, పెద్దాపురం, తుని, సామర్లకోట మునిసిపాలిటీలు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలు, తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలు మునిసిపాలిటీలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, రామచంద్రపురం, మండపేట మునిసిపాలిటీలు, ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సుమారు 730 మందికి పైగా అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనపెంపు ప్రయోజనం లభిస్తుందని యూనియన్ ప్రతినిధులు చెబుతున్నారు. సుదీర్ఘకాలంగా తాము కోరుతున్న వేతనాల పెంపును ప్రభుత్వం అంగీకరించడంతో ఆనందోత్సాలు వ్యక్తంచేస్తూ స్వీట్లు పంచుకున్నారు.


రాజమహేంద్రవరంలో బుధవారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం


కూటమి ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిఠాపురంలోని జిల్లా ప్రతినిధులు సీహెచ్ సురేష్‌కుమార్, చిన్నారి సురేష్ తదితరులు తెలిపారు. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న తమ కష్టాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. ఇక రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ వర్కర్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అవుట్ సోర్సింగ్ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమాదుల ఏసుబాబు, సహాయ కార్యదర్శి బుంగ యేసురాజు, జిల్లా అధ్యక్షుడు కొటాని ముకుందరాం, నగర అధ్యక్షుడు సిరిక ప్రసాద్, కార్యదర్శి బాలభవాని కుమార్, ఉపాధ్యక్షుడు బి సాయి.. సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. గత వైసీపీలో ఎన్ని ఆందోళనలు చేసినా ఎవరు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం తమ డిమాండ్లను గౌరవించి వేతనాలు పెంచడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో 13వేల మంది కార్మికులు ప్రయోజనం పొందారని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. కాగా మండపేటలోనూ సీఎంకు పాలాభిషేకం చేశారు.

20 ఏళ్ల కల తీరింది..



20 ఏళ్లుగా ఏ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదు. ఇంజనీరింగ్, నాన్ పీహెచ్ సిబ్బంది ప్రత్యేక జీవోగాని వేతనాలు పెంపుదల చేపట్టలేదు. తొలిసారి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక జీవో ద్వారా జీతాలు పెంచింది. అందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సంక్షేమ పథకాలు అమలుచేయాలి.

- పెదపాటి గురునాథ్, మునిసిపల్ ఇంజనీరింగ్ సంఘు రాష్ట్ర సలహాదారుడు, కొవ్వూరు





దుర్గాడలో శాకంబరేశ్వరుడిగా రామలింగేశ్వరస్వామి

గొల్లప్రోలు మండలం దుర్గాడ శివాలయంలో కొలువైన ఉన్న పంచాతయతన సమేత ఉమారామలింగేశ్వరస్వామిని శాకంబరేశ్వరుడిగా అలంకరించారు. ఆషాఢ మాసం, మాసశివరాత్రి, ఆరుద్ర నక్షత్రం సందర్భంగా సప్తహారతులు సమర్పించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తులు పూజాది కార్యక్రమాలు నిర్వహించగా, సేవా సమితి సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. - ఆంధ్రజ్యోతి/గొల్లప్రోలు రూరల్



పిఠాపురంలో శాకంబరిదేవి అలంకారంలో మహాలక్ష్మి అమ్మవారు

మహాలక్ష్మి అమ్మవారికి శాకంబరి అలంకారం

పిఠాపురం : శృంగేరి శంకరమఠం నిర్వహణలో పిఠాపురం పట్టణంలోని పెద్దబజారులో కొలువై ఉన్న మహాలక్ష్మీ అమ్మవారికి శాకంబరీదేవి అలంకారం చేశారు. బుధవారం అమ్మవారిని పలు రకాల కాయగూరలు, పండ్లతో అలంకరించారు. ఆలయ నిర్వాకుడు ఇంద్రగంటి వెంకట గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అర్చకులు పూజాదికాలు నిర్వహించారు.





శాకంబరిగా దర్శనమిస్తున్న మాణిక్యాంబ అమ్మవారు.. సారె సమర్పించిన మహిళలు

శాకంబరిగా హసన్‌బాద మాణిక్యాంబ అమ్మవారు

సారె సమర్పించిన గ్రామస్తులు

ద్రాక్షారామ, జూలై23(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామంలో ఉన్న భీమేశ్వరస్వామి సమేత మాణిక్యాంబ అమ్మవారి ఆలయంలో బుధవారం మాణిక్యాంబ అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు ఉండి వీరభద్రశర్మ అమ్మవారికి శాకంబరిగా అలంకరించారు. అనంతరం గ్రామస్తులు పసుపు, కుంకుమ, పుష్పాలు, స్వీట్లు, పండ్లతో కూడిన సారెతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమంలో చింతపల్లి సతీష్ దంపతులు, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు దంపతులు, చెక్కాతాతాజీ దంపతులు, జెడ్పీమాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, చెక్కా చినసోమరాజు దంపతులు, చోడిశెట్టి వీరభద్రరావు పాల్గొన్నారు.

బాలాత్రిపురసుందరికి చీర, సారె

ఘనంగా లక్ష పసుపు కొమ్ముల పూజ... శాకంబరీ అలంకరణతో అమ్మవారి దర్శనం



శాకంబరీ అమ్మవారిగా బాలాత్రిపుర సుందరి

సామర్లకోట, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాస పర్వదినాలను పురస్కరించుకుని సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపురసుందరి అమ్మవారికి శాకంబరీ అలంకారంలో పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా సామర్లకోట గ్రామ దేవత నూకాంబికా అమ్మవారి ఆలయం నుంచి ముత్తైదువలు, దాతలు సమకూర్చిన చీర, సారె పిండివంటలు, పండ్లను మహిళలు ప్రదర్శనగా బాలాత్రిపురసుందరి అమ్మవారికి సమర్పించేందుకు బుధవారం తరలి వచ్చారు. ఈ ప్రదర్శన అగ్రభాగాన పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తన శిరస్సున అమ్మవారికి చీరసారె, పసుపుకొమ్ములతో కూడిన పళ్లెంతో ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు సోమేశ్వరశర్మ, చెరుకూరి రాంబాబు, రాజగోపాలశర్మ, అంజిబాబు, వెంకన్న, వినయ్ తదితరుల వేదమంత్రోచ్ఛరణల మధ్య భీమేశ్వరాలయంలో మహిళల నుంచి చీర, సారెలతో కూడిన పిండి వంటకాలను, పసుపుకొమ్ములను స్వీకరించారు. మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భక్తులు, దాతలు అందించిన సుమారు రెండు టన్నుల పరిమాణం గల పసుపుకొమ్ములతో లక్ష పసుపు కొమ్ముల పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజలో ఆలయ ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్(బాబు) దంపతులు ఆశీనులయ్యారు. పూజ అనంతరం పసుపుకొమ్ములను మహిళా భక్తులకు అందజేశారు.

శాకంబరీగా అమ్మవారు..

ఆషాఢమాసం పురస్కరించుకుని సామర్లకోట కుమారరామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపుర సుందరి అమ్మవారిని శాకంబరీ అమ్మవారిగా సర్వాంగసుందరంగా అలంకరించి భక్తులకు దర్శనాల నిమిత్తం అనుమతించారు. సుమారు 108 రకాల పిండివంటలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శాకంబరిగా అలంకరించారు. ఆలయ ఆవరణలో సుమారు నాలుగు టన్నుల పరిమాణం గల కూరగాయలు, ఆకుకూరలతో ఆలయంలోని అన్ని ఉపాలయాలను, దేవతా మూర్తులను కూరగాయల మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. నంది మండపం వద్ద శివలింగాకృతిలో కూరగాయలతో, ఆకుకూరలతో అలంకరించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు శ్రీనివాసు, జయలక్ష్మి, అందుగుల జార్జి చక్రవర్తి, ఆర్వీ. సుబ్బరాజు, కర్రి ఆదినారాయణ, కంచర్ల సుష్మామోహిని, కటకం హైమావతి, రత్నకుమారి, కాపుగంటి పైడిరత్నం, సత్తి అరుణ, మద్దాల గీత పాల్గొన్నారు.





చీర, సారెలతో ప్రదర్శనగా తరలివెళుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప, మహిళలు

ప్రతి అన్నదాతకు వ్యవసాయ కనెక్షన్

- పుష్కరాలకు ఇప్పటి నుంచే సిద్ధం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

రాజమహేంద్రవరం, జూలై23(ఆంధ్రజ్యోతి): దరఖాస్తు చేసుకున్న ప్రతి అన్నదాతకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే విద్యుత్‌శాఖ సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో విద్యుత్ శాఖ నిర్వీర్యమైందన్నారు. శాఖపై కొందరు వదంతులు సృష్టించి గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 75వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చామని, రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని తెలిపారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేయడానికి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమిస్తామన్నారు. పారిశ్రామిక, వ్యాపార ప్రాంతాల్లో వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. శాఖాపరంగా, నిర్వహణలో ఏదైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ప్రయత్నిస్తానని అధికారులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎస్ఈ తిలక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ తీర ప్రాంత రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

- లోక్‌సభలో ప్రస్తావించిన కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

కలెక్టరేట్(కాకినాడ),జూలై23(ఆంధ్రజ్యోతి): సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న కాకినాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ కోరారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం ఆయన లోక్‌సభలో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. జాతీయ తీర పరిశోధనా కేంద్రం నివేదిక ప్రకారం కాకినాడ తీర ప్రాంతంలో 52.8శాతం భూభాగం కోతకు గురవుతోందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధికమన్నారు. దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, కొమరగిరి, అమీనాబాద్, సుబ్బంపేట గ్రామాల్లో ఇప్పటివరకు 650 ఎకరాల భూమి, వెయ్యికిపైగా ఇళ్లు సముద్రంలో కలిసినట్లు నివేదికలు చెప్తున్నాయని వివరించారు. మత్స్యకారులు, రైతులతోపాటు జాతీయ ఖ్యాతి గాంచిన ఉప్పాడ జంధానీ చీరలు తయారు చేసే చేనేత కార్మికుల జీవనోపాధిపై కూడా ఈ సమస్య తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. కోత రక్షణకు ఇప్పటివరకు ఉపయోగించిన సీవాల్స్ జియోట్యూబ్ సత్ఫలితాలు ఇవ్వలేదన్నారు. శాశ్వత పరిష్కారం కోసం కాకినాడ కోస్టల్ ఎరోషన్ మిటిగేషన్ ప్రాజెక్టును జాతీయ తీర పరిశోధనా కేంద్రం సహకారంతో ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ రూపొందించిందన్నారు. రూ.323కోట్ల వ్యయంతో తయారైన ఈ ప్రాజెక్టులో టెట్రాపాడ్, సీవాల్స్, గ్రోయిన్స్, బీచ్ నరిష్మెంట్‌తో కోతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. హోంమంత్రిత్వ శాఖ త్వరితగతిన ఆమోదించాలని కోరారు.

పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



కాకినాడ జిల్లా క్రీడామైదానంలో పారాస్పోర్ట్స్ ఎంపికలో పాల్గొన్న క్రీడాకారులు

కార్పొరేషన్(కాకినాడ),జూలై 23(ఆంధ్రజ్యోతి): పారా 6వ రాష్ట్రస్థాయి జూనియర్, సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2025 ఎంపిక కోసం కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడామైదానంలో పారాస్పోర్ట్స్ అసోసియేషన్‌ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు బుధవారం నిర్వహించారు. కాకినాడజిల్లా స్విమ్మింగ్ కోచ్ పైల అప్పలనాయుడు, సీఎస్‌బీ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ వి.సతీష్‌కుమార్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రామస్వామి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. జిల్లా నలుమూలలనుంచి 50మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పాతవారితోపాటు మొదటిసారి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. పారా క్రీడల ద్వారా తమ పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా ఇన్చార్జి, ఇంటర్నేషనల్ మెడలిస్ట్ జి.శివగంగా దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు టి.రాము, నేషనల్ స్విమ్మర్ నూకరాజు, దివ్యాంగ సంస్థల ప్రతినిధులు, కోచ్‌లు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా రిపేర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు

కార్పొరేషన్(కాకినాడ), జూలై 23(ఆంధ్రజ్యోతి): తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కాటా, వేబ్రిడ్జి, చిన్న కాటా రిపేర్ వర్కర్స్ నూతనంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రిపేర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా లంకలపల్లి నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా టేకుమూడి శ్రీనివాసరావు, కార్యదర్శిగా కొప్పిశెట్టి శ్రీనుబాబు, సంయుక్త కార్యదర్శిగా పిడపర్తి రమేష్, కోశాధికారిగా కనితి బ్రహ్మానందంచారి, సభ్యులుగా యాళ్ల రాజీవ్‌రావు, మహేశ్వరరావు, దిగుమర్తి వెంకట్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తూనికలు, కొలతలశాఖ డిప్యూటీ కంట్రోలర్ జనార్దన్, అసిస్టెంట్ కంట్రోలర్ సలీంలను కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది.



అధ్యక్షుడిగా ఎన్నికైన నరసింహారావును సత్కరిస్తున్న తూనికలు, కొలతల శాఖ అధికారులు

హోరాహోరీగా తలపడిన మెడికోలు

- రాజానగరం జీఎస్ఎల్ కళాశాలలో ఉత్సాహంగా క్రీడా పోటీలు
- సత్తా చాటిన మహిళా మెడికోలు
- సెమీ ఫైనల్స్‌కు ఏడు జట్లు



జీఎస్ఎల్ కళాశాల క్రీడా ప్రాంగణంలో త్రోబాల్ పోటీల్లో తలపడుతున్న మహిళా మెడికోలు

రాజానగరం, జూలై 23(ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని మెడికల్, డెంటల్ కళాశాలల 25వ మహిళా గేమ్స్ మీట్ రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల క్రీడాప్రాంగణంలో రెండో రోజైన బుధవారం హోరాహోరీగా సాగాయి. వైద్య విద్యార్థినులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్రీడాస్ఫూర్తితో సత్తా చాటుకునేందుకు పోటీపడు తున్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ ఇత్రిమూర్తి రెండోరోజు క్రీడా పోటీల ఫలితాలను వెల్లడించారు. వివిధ క్రీడల్లో 10 జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కి, మరో 7జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరాయన్నారు.

త్రోబాల్ పోటీల్లో విజేతలు

త్రోబాల్ క్రీడా పోటీల్లో ఎస్వీ మెడికల్ కళాశాల(తిరుపతి) జట్టుపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల(రాజమహేంద్రవరం) జట్టు, గాయత్రి మెడికల్ కాలేజీ(విశాఖపట్నం)జట్టుపై కిమ్స్ డెంటల్ కళాశాల(అమలాపురం)జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి.

బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలు

బ్యాడ్మింటన్‌లో ఏసీఎస్ఆర్ మెడికల్ కళాశాల(నెల్లూరు) జట్టుపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల జట్టు, అపోలో మెడికల్ కళాశాల జట్టుపై జీఎస్ఎల్ డెంటల్ కళాశాల జట్టు గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

వాలీబాల్ పోటీల్లో విజేతలు

వాలీబాల్ పోటీల్లో ఎస్వీ మెడికల్ కళాశాల(తిరుపతి)జట్టుపై గుంటూరు మెడికల్ కళాశాల జట్టు, జీఎంసీ మెడికల్ కళాశాల జట్టు (కడప)పై ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల (విశాఖపట్నం) జట్టు, ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల(గుంటూరు)పై పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కళాశాల(గన్నవరం) జట్టు, కిమ్స్(అమలాపురం)జట్టుపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల జట్టు, ఏసీఎస్ఆర్(నెల్లూరు) జట్టుపై ఆర్ఎంసీ(కాకినాడ) జట్టు, సెయింట్ జోసెఫ్ డెంటల్ (ఏలూరు)జట్టుపై ఆశ్రమ్(ఏలూరు) జట్టు విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాయి.

బాస్కెట్‌బాల్ పోటీల్లో..

బాస్కెట్‌బాల్ ఆర్ఎంసీ(కాకినాడ)జట్టుపై ఎన్ఆర్ఐ(గుంటూరు) జట్టు, జీఎస్ఎల్ డెంటల్ కళాశాల జట్టుపై మిమ్స్(విజయనగరం) జట్టు, సెయింట్ జోసెఫ్ డెంటల్ కళాశాల(ఏలూరు) జట్టుపై పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కళాశాల జట్టు గెలిచి సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి.

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో..

బాల్ బ్యాడ్మింటన్‌లో పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కళాశాల జట్టుపై సిద్దార్థ మెడికల్ కళాశాల(విజయవాడ)జట్టు సెమీఫైనల్‌కు చేరాయి.

టేబుల్ టెన్నిస్‌లో పోటీల్లో..

టేబుల్ టెన్నిస్‌లో ఎన్ఆర్ఐ మెడికల్‌కళాశాల(విశాఖపట్నం) జట్టుపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల జట్టు, ఎస్వీ మెడికల్ కళాశాల (తిరుపతి)జట్టుపై జీఎస్ఎల్ మెడికల్ కళాశాల జట్టు గెలిచి సెమీఫైనల్స్‌కు చేరుకున్నట్లు జీఎస్ఎల్ మెడికల్ కళాశాల పీడీ శ్రీనివాసరావు తెలిపారు.

నన్నయ వీసీకి సుబ్బుకృష్ణ అవార్డు



సుబ్బుకృష్ణ స్మారక ఉత్తమ కమ్యూనిటీ భాషా శాస్త్రవేత్త అవార్డుతో నన్నయ వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, జూలై23(ఆంధ్రజ్యోతి): ప్రతిష్టాత్మకమైన ప్రొఫెసర్ ఆర్.సుబ్బుకృష్ణ స్మారక ఉత్తమ కమ్యూనిటీ భాషా శాస్త్రవేత్త అవార్డు 2025ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రసన్నశ్రీకి ప్రదానం చేశారు. బుధవారం విశ్వవిద్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో వర్చువల్‌గా జరిగన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం జరిగింది. మన దేశంలో గిరిజన భాషలు, లిపి అభివృద్ధికి ఆమె చేసిన అసాధారణ కృషికిగాను వీసీ ప్రసన్నశ్రీకి ఈ పురస్కారం లభించింది. దీన్ని డైరెక్టరేట్ ఆఫ్ రీజినల్ ఇండియన్ లాంగ్వేజస్ అండ్ రీసెర్చ్, మణిపూర్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ, అపుంబా ఇరెయిపక్కి మహేయిరోయ్‌సి సిన్‌పాంగ్‌లుప్ కలిపి బుధవారం మణిపూర్‌లో నిర్వహించాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, అధ్యాపకులు ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, కె.రమణేశ్వరి పాల్గొన్నారు.

ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి ఉధృతి

- 2.38 లక్షలు క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల



కాటన్ బ్యారేజ్ నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరద నీరు

ధవళేశ్వరం, జూలై 23(ఆంధ్రజ్యోతి): కొద్ది రోజులుగా ప్రశాంతంగా ప్రవహిస్తున్న గోదావరి ఎగువ ప్రాంతాల్లో విస్తారమైన వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి కలుస్తూ ఉండడంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంవద్ద నీటిమట్టం పెరుగుతూ ఉండడంతో కాటన్ బ్యారేజ్ మొత్తం 175 గేట్లను అరమీటరు మేర పైకి ఎత్తి 2,38,886 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో బుధవారం సాయంత్రానికి ధవళేశ్వరంవద్ద నీటిమట్టం 10.90 అడుగులుగా నమోదైంది. డెల్టా పరిధిలో కురుస్తున్న వర్షాల కారణంగా డెల్టా కాలువలకు సాగునీటి విడుదలను తగ్గించారు. తూర్పుడెల్టాకు 3,800 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 2,100 క్యూసెక్కులు, పశ్చిమడెల్టాకు 4,700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతూ బుధవారం సాయంత్రానికి 20 అడుగులకు చేరుకుంది.

కారం తమ్మన్న దొర వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి: ఆదివాసీ జేఏసీ

దేవీపట్నం, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఈనెల 25న తొలి మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కారం తమ్మన్నదొర 145వ వర్ధంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్‌చైర్మన్ తెల్లం శేఖర్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో 1857 తిరుగుబాటుకు ముందే కారం తమ్మన్నదొర బ్రిటిష్ వారిపై రంపచోడవరం కేంద్రంగా 1839 నుంచి 1847 వరకు రంప తిరుగుబాటు చేశారన్నారు. బ్రిటిష్‌వారిపై జరిపిన పోరాటంలో 1880,జూలై 25న వీరమరణం పొందారని, ఇంతటి చరిత్ర కలిగిన తమ్మన్నదొర వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



శిక్షణ సామాగ్రి అందజేస్తున్న విజయకుమార్

వినూత్న సాంకేతికతతో శిక్షణ ఎంతో అవసరం

- రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్

దివాన్‌చెరువు,జూలై 23(ఆంధ్రజ్యోతి): అడవుల నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణలో తాజా వినూత్న సాంకేతికతలతో శిక్షణ ఎంతో అవసరమని రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ బి.విజయకుమార్ అన్నారు. దివాన్‌చెరువు సమీపంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీలో 13వబ్యాచ్ అటవీ బీట్ అధికార్ల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం అకాడమీలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ అటవీ, వన్యప్రాణుల నిర్వహణలో సమకాలీన సమస్యలు, వినూత్న సాంకేతికతలపై దృష్టిసారించేందుకు శిక్షణ దోహదపడుతుందన్నారు. కోర్సు డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని 22అటవీ విభాగాలనుంచి 38మంది ఎఫ్‌బీవోలు శిక్షణకు హాజరయ్యారన్నారు.ఆరునెలలపాటు ఈశిక్షణ జరుగుతుందన్నారు.ఫ్యాకల్టీసభ్యులుశ్రీనివాసరావు, శ్రీహరిగోపాల్, శ్రీరామారావు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులే టార్గెట్

» పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి » సెంట్రల్ జైలులో ఎంపీ మిథున్‌తో ములాఖత్



జైలులో మిథున్‌రెడ్డిని కలిసి బయటకువస్తున్న పెద్దిరెడ్డి, వనిత, భరత్ రామ్

రాజమహేంద్రవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వైసీపీ శ్రేణులను ముఖ్యంగా ప్రధాన భూమిక పోషించే నాయకులను టార్గెట్ చేసి అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ జైలులో రిమాండు ఖైదీగా ఉన్న ఆయన కుమారుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని ములాఖత్ ద్వారా బుధవారం కలిశారు. ఆయన వెంట మాజీ హోం మంత్రి తానేటి వనిత, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఉన్నారు. అనంతరం జైలు బయట మీడియాతో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసీపీ నాయకులపై అనేక రకాల కేసులు పెడుతున్నారన్నారు. ఒక ప్రజాప్రతినిధికి ఇవ్వాల్సిన గౌరవాన్ని ప్రజాప్రతినిధులుగా ఉన్న చంద్రబాబు గానీ వారి మంత్రివర్గ సభ్యులు ఎందుకు విస్మరిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. వైసీపీ శ్రేణులు తప్పకుండా ఈ పరి స్థితిని అధిగమించి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం తీసుకొనే చర్యలను ఖండిస్తున్నామన్నారు. మిథున్ రెడ్డి ఎలాంటి ఇబ్బంది అయినా ఎదుర్కొంటారని, సౌకర్యాలను కోరుకునే వ్యక్తి కాదన్నారు. న్యాయపరంగా కల్పించిన సదుపాయాలను కల్పించడం లేదని, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నా రని ఆరోపించారు. మిథున్ బాగున్నారని, సంతోషంగా ఉన్నారని చెప్పారు. నిబంధనల ప్రకారం నడుచుకోకపోతే న్యాయ స్థానాలనే ఆశ్రయిస్తామన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ధరలు పెంచడం ద్వారా మద్యాన్ని నియంత్రించామని తానేటి వనిత అన్నారు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్కాం జరిగిందని లేనిపోని నిందలు మోపుతున్నారన్నారు. భరత్‌రామ్ మాట్లాడుతూ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి ప్రతిపక్షాల నోరు నొక్కుతున్నారన్నారు.

వైసీపీ శ్రేణుల హల్‌చల్

రామచంద్రారెడ్డి కారుకు ముందు ఉన్న కార్ల బయట నుంచొని వైసీపీ యువకులు హల్‌చల్ చేశారు. జైలు వద్ద ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలతో సహా సుమారు 100 మందితో బందో బస్తు ఏర్పాటు చేశారు. అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎన్‌బీఎం మురళీకృష్ణ పర్యవేక్షించారు. రామచంద్రారెడ్డి వస్తున్న సమయంలో వైసీపీ యువకులు డివైడ్ దాటి జైలు వైపునకు దూసుకురావడం గమనించిన మురళీకృష్ణ ఒక్క ఉదుటున వెళ్లి వెనక్కి పంపేశారు. రామచంద్రారెడ్డి వెంట కారు మూరి నాగేశ్వరరావు, జక్కంపూడి రాజా, తోట త్రిమూర్తులు తదితర వైసీపీ నాయకులు రాగా.. నిబంధనల ప్రకారం జైలు బయటే పోలీసుల ఆపేశారు. దీంతో పోలీసులతో వాళ్ల వాగ్వాదానికి దిగారు. పోలీసులు అతికష్టంపై వాళ్లను రోడ్డు అవతలకు పంపేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ప్రిజన్ కేఫ్‌ని మూయించారు.


సెంట్రల్ జైలు బయట వైసీపీ శ్రేణులు

వీధి సుబ్రహ్మణ్యం హత్య వెనుక వైసీపీ పెద్దల హస్తం

త్వరలోనే అసలు విషయాలు బయటకు : టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపల్లి రాజేష్


కాకినాడలో మాట్లాడుతున్న రాజేష్

కాకినాడ సిటీ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటన వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, సిట్ విచారణలో త్వరలోనే అసలు విషయాలు బయటపడతాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సరిపల్లి (మహాసేన) రాజేష్ పేర్కొన్నారు. కాకినాడలో టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుబ్రహ్మణ్యం హత్యకు సంబంధించి గత వైసీపీ ప్రభుత్వం వాస్తవాలను దాచిపెట్టిందన్నారు. ఈ విషయాన్ని రాజమండ్రిలో జరిగిన మహానాడు సభలో చంద్రబాబునాయుడు దృష్టికి దళిత నాయకులతో కలిసి తీసుకెళ్లామని, అధికారంలోకి రాగానే ఈ హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని కోరామన్నారు. దీంతో సుబ్రహ్మణ్యం హత్య కేసులో వాస్తవాలను వెలుగు తీసేందుకు కూటమి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ హత్య జరిగినప్పుడు పోలీసులు సమగ్ర విచారణ చేపట్టలేదన్నారు. హత్య జరిగిన సమయంలో జరిగిన ఘటనలు సెల్‌ఫోన్ టవర్లు, సీసీ కెమెరాల పుటేజీల ద్వారా త్వరలోనే బయటకు వస్తాయన్నారు. ఈ హత్య ఎమ్మెల్సీ అనంతబాబు ఒక్కరి వల్ల జరిగింది కాదని, దీని వెనుక కాకినాడ, రాజానగరం వైసీపీ నాయకుల అండదండలు ఉన్నాయన్నారు. సుబ్రహ్మణ్యం దగ్గర వైసీపీ నాయకుల అక్రమాలకు సంబంధించి బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని, అవన్నీ బయట పడతాయనే హత్య చేశారని ఆయన ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, మాజీ కార్పొరేటర్ పలివెల రవి అనంతకుమార్, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రఘువీర్

ద్రాక్షారామ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం నవరత్నాల గరువురోడ్డులో ఇంట్లో చోరీకి పాల్పడిన ముగ్గురిని ద్రాక్షారామ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం రామచంద్రపురంలో విలేకర్ల సమావేశంలో ఈ వివరాలను డీఎస్పీ రఘువీర్ వివరాలు వెల్లడించారు. నవరత్నాల గరువు రోడ్డులో ఉన్న తాతపూడి గోవిందు ఇంటి తాళం బద్దలుకొట్టి దొంగలు లోపలికి ప్రవేశించి 2 జతల వెండి పట్టీలు, రూ.5వేల నగదు అపహరించుకుపోయారు. దీనిపై ఈనెల 22న ద్రాక్షారామ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం మధ్యాహ్నం తాళ్లపొలం రైల్వే ట్రాక్ వద్ద కాకినాడ జిల్లా పెద్దాపురానికి చెందిన సిమ్మా మణికంఠ, నల్గొండ జిల్లా లక్ష్మీపురం తండాకు చెందిన ఆమ్‌గోతు బాబు, పాతర్లగడ్డ తండాకు చెందిన రమావత్ కోటేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 20 తులాల వెండి పట్టీలు, రూ.5వేలు నగదు, పల్సర్ మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. కేసులో చురుకుగా వ్యవహరించిన హోంగార్డు వెంకటేష్‌ను సత్కరించారు. సీఐ వెంకటనారాయణ, ఎస్‌ఐ లక్ష్మణ్ పాల్గొన్నారు.

మోటారుసైకిళ్లు చోరీ

ఇద్దరికి రెండేళ్ల జైలు

కొవ్వూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై నేరం రుజువు కావడంతో 2 సంవత్సరాల జైలుశిక్ష విధించినట్లు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరానికి చెందిన తెల్లంశెట్టి సాయిబార్గవ్, నేతల వివేక్ 2024లో కొవ్వూరులో 2 మోటారుసైకిళ్ల దొంగతనానికి పాల్పడ్డారు. దీనిపై అప్పటి ఎస్‌ఐ కె.జగన్మోహనరావు కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. బుధవారం కొవ్వూరు రెండో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఇద్దరికి రెండేళ్ల సాధారణ జైలుశిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి తీర్పు చెప్పారు.

దళితుడిపై అమానుష దాడి కేసులో..

ముగ్గురి అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు : అమలాపురం డీఎస్పీ

అమలాపురం టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): దళితుడిపై అమానుష దాడి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్టు అమలాపురం డీఎస్పీ టీఎస్‌ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఈ వివరాలను బుధవారం అమలాపురం టౌన్ పోలీసుస్టేషన్‌లో డీఎస్పీ విలేకర్లకు వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వెలువలపల్లికి చెందిన దళితుడు దోనిపాటి మహేశ్వరరావు అలియాస్ మహేష్ అమలాపురం రాయల్ కళాశాలలో పని చేసే విజయ్‌కుమార్ ద్వారా తుని పురపాలక సంఘంలో బిల్ కలెక్టర్‌గా పనిచేసే ఉద్యోగి సిరసపల్లి ఉదయ్‌శంకర్ అమలాపురం, ముమ్మిడివరం నగర పంచాయతీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తున్నాడని తెలిసి తనకు తెలిసిన వ్యక్తి కోసం రూ.2లక్షలు సొమ్ములు చెల్లించి రెండేళ్ల క్రితం మోసపోయాడు. దాంతో మహేష్ ఉదయ్‌శంకర్‌కు ఫోన్ చేసి డబ్బులు అడగగా కొంతమందికి కాన్ఫరెన్సు కాల్ కలుపుతాను. మా పెద్ద సార్‌లా మాట్లాడి వారం రోజుల్లో మీకు ఆర్డరు కాపీలు వచ్చేస్తాయని చెబితే చాలు అని మహేష్‌ను నమ్మించాడు. తద్వారా మిగిలిన సొమ్ములు వచ్చిన తరువాత మహేష్‌కు ఇవ్వాల్సిన మొత్తం ఇస్తానని మరోసారి నమ్మబలికాడు. ఈ తరహాలో మహేష్ పలుసార్లు కాన్ఫరెన్సు కాల్స్‌లో యల్లమిల్లి విజయ్, యర్రా కృష్ణ తదితరులతో మాట్లాడాడు.

సొమ్ముల కోసం చిత్రహింసలు..

ఉదయ్‌శంకర్‌కు ఉద్యోగాలు నిమిత్తం యల్లమిల్లి విజయ్ ద్వారా ఏడుగురు బాధితులు రూ.6.75లక్షలు చెల్లించారు. ఉదయ్‌శంకర్ మోసం చేశాడని తెలిసి ఈనెల 19వ బాధితులు ఉదయ్‌శంకర్, మహేష్‌ను రమ్మని పిలిచారు. మహేష్ తను గతంలో పనిచేసిన రాయల్ కళాశాలలో పనిచేస్తున్న విజయ్‌కుమార్‌తో పాటు మరో ఇద్దరు అధ్యాపకులను తీసుకుని 2మోటారు సైకిళ్లపై పేరూరు సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ యల్లమిల్లి విజయ్, ఉరదల బాలరాజు, యర్రా కృష్ణ, మరికొందరు కలిసి యర్రా కృష్ణ పేరూరులో అద్దెకు ఉంటున్న రేకుల షెడ్డు వద్దకు తీసుకువెళ్లారు. ఉదయ్‌శంకర్, మహేష్‌పై దాడిచేశారు. అక్కడికక్కడ రూ.3లక్షలు చెల్లించాలని నిర్బంధించారు. బోడసకుర్రులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి రబ్బరు ట్యూబు, కర్ర, కొబ్బరి మట్టలతో దాడి చేశారు. ఉదయ్‌శంకర్ స్వల్పంగా గాయపడ్డాడు. మహేష్‌పై అమానుషంగా దాడి చేశారు. బీరు బాటిల్ పగులకొట్టి పొడిచేందుకు, నదిలో తోసేసేందుకు ప్రయత్నం చేశారు. అలా రెండుమూడు చోట్లకు తీసుకెళ్లి మహేష్, ఉదయ్‌శంకర్‌లపై దాడి చేశారు. ఆ సమయంలో మహేష్ సోదరుడు 112కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. వెంటనే పట్టణ సీఐ పి.వీరబాబు తీవ్రంగా గాయపడ్డ దోనిపాటి మహేశ్వరరావును అమలాపురం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్‌ఐ పి.శ్రీనివాస్ కేసు నమోదు చేశారు. డీఎస్పీ ప్రసాద్ దర్యాప్తు చేసి కీలక ఆధారాలను సేకరించామన్నారు. ఈ కేసుకు సంబంధించి అమలాపురం శ్రీరామపురం ప్రాంతానికి చెందిన యల్లమిల్లి విజయ్‌రవిశంకర్, ఈదరపల్లి గ్రామానికి చెందిన ఉరదల బాలరాజు, విజయనగరం జిల్లా భోగాపురం ప్రాంతానికి చెందిన యర్రా కృష్ణను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు డీఎస్పీ తెలిపారు. వారి వద్ద నుంచి ఆటో, రబ్బరు ట్యూబులు, దాడికి ఉపయోగించిన ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కేసులో పరారైన ముగ్గురు నిందితుల కోసం బృందాలను నియమించినట్టు ఆయన తెలిపారు.

రేపటి నుంచి సత్యదేవుడి 135వ ఆవిర్భావ వేడుకలు

అన్నవరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుడి ఆవిర్భావ దినోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభంకానున్నాయి. స్వామివారు ఖరనామసంవత్సర శ్రావణ శుద్ధ విదియరోజున (1891 ఆగస్టు 6న) స్వయంభువుడుగా వెలిశారు. దీంతో ఏటా శ్రావణశుద్ధ పాడ్యమి, విదియ తిదులలో రెండురోజులు పాటు విశేషపూజలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తుంది. స్వామి 135వ ఆవిర్భావ దినోత్సవాలు పురస్కరించుకుని

2 రోజులపాటు విశేష పూజలు

శుక్రవారం ఉదయం 9గంటలకు గణపతిపూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన దీక్షా వస్త్రధారణ, తదితర కార్యక్రమాలతో పాటుగా హోమాలు, జపములు, పారాయణలు నిర్వహిస్తారు. శనివారం మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకాలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, ఆయుష్యహోమం నిర్వహించి రథోత్సవం నిర్వహించనున్నారు. కార్యక్రమాలకు భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని ఈవో సుబ్బారావు కోరారు.

ఒకేసారి ఐదు స్వర్ణ పతకాలు

ఎన్జీ రంగా యూనివర్శిటీ స్నాతకోత్సవంలో అందుకోనున్న జ్వాల


మోర్త జ్వాల

అమలాపురం రూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం నల్లమిల్లికి చెందిన మోర్త జ్వాల ఒకేసారి ఐదు స్వర్ణ పతకాలు సాధించింది. ఎన్జీ రంగా యూనివర్శిటీలో 2023 బ్యాచ్‌కు చెందిన జ్వాల బీఎస్సీ అగ్రికల్చర్ ఆనర్స్ చదివింది. అప్పట్లో యూనివర్శిటీ టాపర్‌గా నిలిచిన జ్వాలకు ఒకేసారి ఐదు స్వర్ణ పతకాలు అందజేయనున్నట్టు యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు లేఖ పంపించడంతో ఆ ఇంట ఆనందానికి అవధుల్లేవు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవాన్ని గురువారం విజయవాడ సమీపంలోని ఆత్కూరు స్వర్ణభారతి ట్రస్టులో నిర్వహించనున్నారు. యూనివర్శిటీ కాన్వొకేషన్‌లో భాగంగా జ్వాలకు శ్రీనీలంరాజు గంగాప్రసాదరావు అండ్ కమల గోల్డ్ మెడల్, శ్రీపరిశాయానాది మెమోరియల్ గోల్డ్ మెడల్, మణిమట్లపూడి మెమోరియల్ గోల్డ్‌మెడల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గోల్డ్‌మెడల్, శ్రీరాజా ఇమ్మానియేల్‌రాయల్ కొండేటి గోల్డ్‌మెడల్‌ను అందించనున్నారు. 57వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ హాజరుకానున్నారని, ఆయన చేతులమీదుగా జ్వాల స్వర్ణ పతకాలను అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తండ్రి మోర్త శ్రీనివాసరావు తెలిపారు. ప్రస్తుతం జ్వాల బెంగుళూరు ఐఐఎంలో చదువుకుంటుంది. ఆమె స్నాతకోత్సవానికి హాజరుకానున్నట్టు తండ్రి తెలిపారు.

మూడేళ్ల బాలుడి మృతి కేసులో... అంగన్వాడీ కార్యకర్త, ఆయాకు జైలు శిక్ష

కాట్రేనికోన, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మూడేళ్ల బాలుడు పంటకాల్వలో పడి మరణించిన కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. కాట్రేనికోన ఎస్‌ఐ అవినాష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయతీ మొక్కలతిప్పలో 2019లో అంగన్వాడీ కేంద్రంలో మూడేళ్ల బాలుడు పక్కనే ఉన్న పంటకాల్వలో పడి చనిపోయాడు. అప్పట్లో అంగన్వాడీ కార్యకర్త వెంట్రు శ్రీరమణ, ఆయా రేవు నాగమణిపై కేసు నమోదైంది. కేసులో వాదోపవాదాలు పూర్తయిన అనంతరం బుధవారం ముమ్మిడివరం జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి మహ్మద్ రెహ్మతుల్లా తీర్పు వెలువరించారు. నిందితులు ఒక్కొక్కరికి ఏడాది జైలు, రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. అప్పట్లో ఈ కేసును ఎస్‌ఐ పి.సత్యనారాయణరెడ్డి దర్యాప్తు చేశారు. ప్రాసిక్యూషన్ పక్షాన ఏపీపీ దాసరి నాగరాజు వాదనలు వినిపించారు.

గోర్సలో గ్రామస్తుల ఆందోళన

దేవాలయ భూముల్లో ఆక్రమణదారులు సాగు చేయడానికి వీలులేదని బైఠాయింపు


కాకినాడ జిల్లా గోర్స దేవాలయం భూమిలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

కొత్తపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం గోర్స గ్రామంలోని సీతారామస్వామి ఆలయ భూములను ఆక్రమణదారులు సాగు చేయడానికి వీలులేదని దేవదాయశాఖ అధికారులు న్యాయస్థానం నుంచి స్టే తెచ్చారు. స్టే ఆర్డర్‌ను లెక్కచేయకుండా సీతారామస్వామి ఆలయ భూములను ఆక్రమించిన పలువురు కౌలు రైతులు బుధవారం ఆలయ భూముల్లో వరినాట్లు వేసేందుకు సమాయత్తం మయ్యారు. గ్రామానికి చెందిన శ్రీసీతారామస్వామికి చెందిన సర్వే నంబరు 121, 122లో 19 ఎకరాల 92 సెంట్లు భూమిని ఆక్రమణదారులు సాగు చేయడం దానిపై దేవదాయశాఖ అధికారులు ఆ భూమి దేవాలయానికి చెందినదే అని న్యాయస్థానంలో కేసులు వేయడం విధితమే. దీనిలో భాగంగా న్యాయంస్థానం దేవాలయానికి చెందిన భూముల్లో ఎవరూ సాగుచేయరాదని స్టే విధించడం, దాన్ని ఖతరు చేయకుండా ఆక్రమణదారులు సాగు చేయాడానికి ప్రయత్నించడంతో గ్రామస్తులు పొలాల మధ్యలో ఆలయ భూములున్న చోట బైఠాయించి ఆందోళన చేపట్టారు. సీతారామస్వామి ఆలయానికి చెందిన భూములని అన్ని ఆధారాలున్నా సంబంధిత అధికారులు పట్టించుకో వడంలేదని, ఈ విషయమై ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించి దేవాలయ భూములను ఆక్రమణదారుల చెర నుంచి విడుదల చేయించాలని గ్రామస్తులు కోరారు. విషయం తెలుసుకున్న కొత్తపల్లి ఎస్‌ఐ జి.వెంకటేష్ సిబ్బందితో ఆందోళన చేస్తున్న ప్రాంతానికి వెళ్లారు. గ్రామస్తులు, ఆక్రమణదారులతో చర్చించారు. దేవాలయ భూముల్లోకి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని నచ్చచెప్పి ఆందోళన విరమింపచేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

సహస్ర ఘటాభిషేకం

తునిరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రం లోవ దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి సహస్ర ఘటాభిషేకం, విశేష పూజాది కార్యక్రమాలు పండితులు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, సర్వతోబాద్రమండల దేవతా కలములతో కలశాలు ఏర్పాటు చేసి సప్తనదీ జలాలు ఉంచి వరుణ పూజా కార్యక్రమాలు చేశారు. పెద్దఎత్తున భక్తులు పూజలు ఆచరించారు.


లోవలో సహస్ర ఘటాభిషేకం దృశ్యం


విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థల సహకారం అవసరం : వీసీ



నన్నయ విశ్వవిద్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): స్థిరమైనభూగర్భజల నిర్వహణను నిర్ధారించడానికి విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థల మధ్య శాస్త్రీయ, సమాజ ఆధారిత సహకారాలు అవసరమని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. హైదరాబాద్‌లోని కేంద్ర భూగర్భజలబోర్డు దక్షిణ ప్రాంతం వారు టైర్2 శిక్షణా కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం ప్రాంభించారు. జిల్లాలో భూగర్భజలాల స్థిరమైన నిర్వహణ అనే అంశంపై 3రోజుల శిక్షణా కార్యక్రమాన్ని వీసీ ప్రాంభించారు. ఆమె మాట్లాడుతూ కాలుష్యం, కాలానుగుణ వైవిధ్యం వంటి పునరావృత సమస్యలను తెలిపారు. ఈ ప్రాంతంలో నీటిసంరక్షణ కీలకమైన అవసరాన్ని వివరించారు. సంప్రదాయ గిరిజన నీటి పద్ధతులను ప్రస్తావించారు. కేంద్ర భూగర్భ జలబోర్డు ప్రాంతీయ డైరెక్టర్ జ్యోతికుమార్ మన రాష్ట్ర భూగర్భజల స్థితిగతులు, కేంద్రభూగర్భజలమండలి వంటి విషయాలను వివరించారు. డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాస్ తూర్పుగోదావరి జిల్లా భూగర్భజలాల పరిస్థితులను విశ్లేషించారు. భూగర్భజలాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం.సుధీర్ కుమార్ ప్రాథమిక భూగర్భజలాల పరిస్థితులను వివరించారు. నన్నయ విశ్వవిద్యాలయం భూగర్భ జలన్వేషణ, రీచార్జ్ పద్ధతులు అనే నివేదిక పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. నన్నయ విశ్వవిద్యాలయం జియోసైన్స్‌ విభాగాలతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాలోని పలు కళాశాలల నుంచి జియాలజీ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు టి.మాధవ్, పి. రేష్మా, పి. యాదయ్య, ఎస్.సరిత. టి.వెంకటగిరి, డి.అనంతరావు, నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, ప్రిన్సిపాల్ పి.విజయనిర్మల, జియోసైన్స్ విభాగాధిపతి వై.శ్రీనివాసరావు, అధ్యాపకులు నూకరత్నం, కె.ఎస్.పీటర్, కె.సుధారాణి ఉన్నారు.

'కేబుల్ వ్యవస్థలో పెరిగిన ధరలు తగ్గించాలి'


రావులపాలెంలో మాట్లాడుతున్న రమ్మి సురేష్

రావులపాలెం, జూలై 23(ఆంధ్రజ్యోతి): కేబుల్ వ్యవస్థలో పెరిగిన ధరలు వెంటనే తగ్గించాలని, ఇది ఉమ్మడి జిల్లాలోని మండల స్థాయి ఆపరేటర్స్ ఐక్యతగా ఉండటం ద్వారానే సాధించుకోవచ్చని మల్టీసర్వీసెస్ కేబుల్ ఆపరేటర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అన్నారు. కోనసీమ జిల్లా రావులపాలెంలో జిల్లా అధ్యక్షుడు కర్రి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కన్వీనర్ రమ్మి సురేష్, వెంకట్రావు మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని మండల ఇన్‌చార్జ్‌లు చానల్ రేట్లు దిగి రావడం కోసం నిరసన వ్యక్తం చేయడం ఆనందదాయకమన్నారు. యూనియన్ పిలుపు మేరకు త్వరలో ఎంఎస్వోలు, బ్రాడ్‌కాస్టర్లు రేట్లు తగ్గించకపోతే సమష్టిగా పోరాటం చేసి రేట్లు తగ్గించే వరకూ నిరసన వ్య క్తం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం అమలు చేసిన విధానాలతో ఆపరేటర్లు తీవ్రంగా నష్టపోయారని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ ఎం.లక్ష్మీప్రసాద్, కోశాధికారి డి.గోవిందరాయులు, మండల ఇన్‌చార్జ్‌లు ఉన్నారు.

పెద్దాపురంలో వ్యభిచారగృహ నిర్వాహకురాలికి సహకారం కానిస్టేబుల్, హోంగార్డ్ సస్పెన్షన్

ఎస్‌ఐ, పోలీస్ అధికారులపై క్రమశిక్షణా చర్యలకు కాకినాడ జిల్లా ఎస్పీ సిఫార్సు

కాకినాడ క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పెద్దాపురంలో వ్యభిచారగృహ నిర్వాహకురాలికి సహకరించారనే అభియోగం విచారణలో నిగ్గుతేలడంతో కానిస్టేబుల్, హోంగార్డ్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దాపురంలో వ్యభిచారగృహంలో విటులు దొరికినా పట్టుకోకుండా నిర్వాహకురాలు భారతికి స్థానిక పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ జి.శివరామకృష్ణ, హోంగార్డ్ సీహెచ్.శివకృష్ణ సహకరిస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు శాఖాపరంగా విచారణ చేపట్టిన దర్యాప్తు అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా కానిస్టేబుల్, హోంగార్డ్‌ను ఎస్పీ సస్పెండ్ చేశారు. అలాగే పెద్దాపురం ఎస్‌ఐ వి.మౌనికపై క్రమశిక్షణా చర్యలు, అలాగే మరికొంతమంది పెద్దాపురం సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారులపై క్రమశిక్షణా చర్యలకు ఉన్నతాధికారులకు ఎస్పీ సిఫార్సు చేశారు. పెద్దాపురం పరిసర ప్రాంతాల్లో వ్యభిచారం జరగకుండా నిరంతర దాడులు చేయడం జరగుతుందని ఎస్పీ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

వ్యభిచార గృహాలపై దాడి

పెద్దాపురం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణంలో వ్యభిచార గృహాలపై పోలీసులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేటకు చెందిన పోలీసులు అధికారుల బృందం స్థానిక మసీదు సెంటర్, వక్కలంకవారి వీధిలో ఈ దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో సందిగిరి దుర్గ, ప్రత్తిపాటి జీవన్‌ను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు డీఎస్పీ శ్రీహరిరాజు తెలిపారు. వ్యభిచార గృహాలు నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. దాడుల్లో సీఐ విజయశంకర్, ఎస్‌ఐ మౌనిక పాల్గొన్నారు.

కోర్టులో హాజరైన జనసేన నేతలు


కాకినాడలో కోర్టులో హాజరయ్యేందుకు వెళ్తున్న జనసేన నేతలు

కాకినాడ క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, డీసీసీబీ చైర్మెన్ తుమ్మల బాబుతో పాటు జనసేన నాయకులు బుధవారం కాకినాడ రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టులో వాయిదాకు హాజరయ్యారు. వివరాల్లోకి వెళితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో కాకినాడ భానుగుడి కూడలిలో జనసేన నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసి కోర్టులో హాజరుపర్చారు. అప్పటి నుంచి జనసేన నేతలు కోర్టు వాయిదాలకు హాజరవుతున్నారు. అందులో భాగంగా బుధవారం కోర్టుకు హాజరయ్యారు.

మున్సిపాల్టీ సొమ్ములు వాడుకున్న ఉద్యోగిని అరెస్టు

భర్తను పట్టుకున్న పోలీసులు

తునిరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీకి పన్నుల రూపంలో వచ్చిన సొమ్ములు వాడుకున్న ఉద్యోగిని బుధవారం తుని పోలీసులు అరెస్టు చేశారు. తుని టౌన్ సీఐ గీతారామకృష్ణ వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా తుని టౌన్ మున్సిపాల్ కమిషనర్ కార్యాలయంలో క్లర్కుగా పనిచేస్తున్న మంగు సునీత 2024 డిసెంబరు నుంచి 2025 ఏప్రిల్ వరకు మున్సిపాల్టీకి చెందిన వివిధ రకాల పన్నుల రూపంలో వసూలు చేసిన సుమారు రూ.26లక్షలకు పైగా సొంతంగా వాడుకుంది. దీనిపై ఫిర్యాదు రావడంతో ఆమెపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా బుధవారం సునీత, భర్త విశ్వనాదను అరెస్టు చేశారు. సునీత చేసిన అప్పులు తీర్చుకోవడానికి, భర్త రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సొమ్ములు వాడుకున్నట్టు తెలిపారు. విశ్వనాథ పాస్‌పోర్టు స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసులో విచారణ కొనసాగుతుందని సీఐ తెలిపారు.

గుమ్మడికాయల మాటున గోవుల అక్రమ తరలింపు

డ్రైవర్‌పై కేసు

జగ్గంపేట/కిర్లంపూడి, జూలై 23(ఆంధ్రజ్యోతి): గుమ్మడికాయల మూటల మాటున గోవులను ఉంచి అక్రమంగా తరలిస్తుండగా కిర్లంపూడి పోలీసులు బుధవారం పట్టుకున్నారు. జగ్గంపేట సీఐ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని కృష్ణవరం టోల్‌గేట్ వద్ద కిర్లంపూడి ఎస్‌ఐ జి.సతీష్, సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న గుమ్మడికాయల లోడు వ్యాన్‌ను పరిశీలించారు. వ్యాన్ కింద ఒక అర ఏర్పాటు చేసి గోవులను ఉంచినట్టు గుర్తించారు. గుమ్మడికాయలు మూటలు కిందకు దించి చూడగా అందులో 2 గోవులు, 8 ఎద్దులు ఉన్నాయి. వాటిని వ్యాన్‌తో పాటు కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని సీఐ పేర్కొన్నారు.

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి



తిలక్, అజాద్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న వర్సిటీ అధికార్లు

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

● నన్నయ రిజిస్ట్రార్ ఆచార్య స్వామి

దివాన్‌చెరువు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): భారతదేశంకోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని జీవించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి అన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో లోకమాన్య బాలగంగాధర తిలక్, చంద్రశేఖర్ అజాద్ జయంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ స్వామి, విశ్వవిద్యాలయ అధికార్లు హాజరై తిలక్, అజాద్ చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. వారి జీవిత విశేషాలను రిజిస్ట్రార్ వివరించారు. అటువంటి మహనీయుల త్యాగాల ఫలితమే నేటి భారతదేశం అన్నారు. అందరూ బాధ్యతగా తమ విధులు నిర్వహిస్తూ దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

మెళ్లూరులో స్వాతంత్ర్య సమరయోధుల జయంతి

బిక్కవోలు: మెళ్లూరు ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులైన చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌ల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీరి చిత్రపటాలకు జీహెచ్‌ఎం జి.లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యాలయంలో...

రాజమహేంద్రవరం అర్బన్: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. బుధవారం రాజమహేంద్రవరంలోని జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య ఉద్యమకారులు బాలగంగాధర తిలక్, చంద్రశేఖర ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్ముల దత్తు, మద్దిపాటి రజని, అడబాల రామకృష్ణ, యానాపు ఏసు, కురగంటి సతీష్, రత్నారెడ్డి, నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్

సీతానగరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమం, రాష్ట అభివృద్ధేకూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం సీతానగరం మండలం, చినకొండేపూడి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో రాజనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్న చౌదరిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ముందుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఘనంగా స్వాగతంపలికారు. చినకొండేపూడి గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు అనంతరం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు గద్దే వెంకట కృష్ణ చౌదరి, గెడ్డం తిమ్మారావు, ఏపీఐఐసీ చైర్మన్ మంతిన రామారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రజలకు కరపత్రాలు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి

రంగాపురంలో తొలి అడుగు



రంగాపురంలో జ్యోతి వెలిగించి ముత్యాలమ్మ జాతరను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

బిక్కవోలు: రంగాపురం గ్రామంలో బుధవారంరాత్రి గ్రామదేవత ముత్యాలమ్మ జాతరను జ్యోతి వెలిగించి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత యేడాదిలో రూ. 6.19 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసి గ్రామస్తుల సమస్యలు అడిగి తెల్సుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కేతా ఏసురత్నం, కూటమి నేతలు కానాటి అప్పలస్వామి, నడింపల్లి చిరంజీవిరాజు, చెల్లే జోష్‌బాబు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, తనుకు శ్రీధర్, యానాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడిలో సుపరిపాలనలో తొలి అడుగు

రంగంపేట: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మర్రిపూడిలో అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ నల్లమిల్లి మనోజ్‌రెడ్డి ఈఏడాది కాలంలో గ్రామంలో మొత్తం 7కోట్ల76లక్షల36 వేల రూపాయలతో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఆళ్ళ గోవిందు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎలుగుబంటి సత్తిబాబు, జనసేన మండల అధ్యక్షుడు గిరజాల సత్తిబాబు, ఉద్దండ్రావు శ్రీను, కొమ్మన రాంబాబు, పూసల శ్రీను, అడ బాల వెంకట్రావు, కడిమి సాయిబాబు, మోదుకూరి గోపాలకృష్ణ, యడ్ల గణేష్, వట్టికూటి వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

నీటిశుద్ధిలో రాజీపడేది లేదు

● ప్రధాన మంచినీటి విభాగం తనిఖీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 23(ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరం ప్రజలకు అందిస్తున్న గోదావరి తాగునీరు శుద్ధి విషయంలో రాజీపడేది లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. బుధవారం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ప్రధాన మంచినీటి విభాగాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రధాన మంచి నీటి విభాగంలో గోదావరి రావాటర్ పంప్‌చేసి శుద్ధి చేసేవిధానాన్ని ఇంజనీరింగ్ అధికా రులు తెలిపారు. ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ వరదలు వచ్చినప్పుడు చెత్తరావడం వాటర్‌లో టర్బిటిటి లెవెల్స్ పెరగడం, సబ్ మెర్సిబుల్ పంపులు మునిగిపోయినప్పుడు గతంలో చాలా సమస్యలు వచ్చేవని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దీన్ని గమనించి గతంలో వెర్టికల్ టర్బైన్స్ సిస్టం ఉండేదని దాన్నే అనుసరించాలని సూచించి రూ.84 లక్షలతో వెర్టికల్ టర్బైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో ప్రధాన మంచినీటి విభాగంతోపాటు కోటిలింగాల పేట, ధవళేశ్వరం రోడ్డులోని ఉన్న 10ఎంఎల్‌డి ప్లాంట్‌లు కూడా వరద వస్తే రావాటర్ పికింగ్ సమస్యతోపాటు వర్షాకాలంలో కరెంట్ బ్రేక్‌డౌన్స్ వలన మెకనైజ్డ్ ఎక్విప్‌మెంట్స్‌తో ఇబ్బందులు వస్తున్నాయని ఆదిరెడ్డి తెలిపారు. కరెంట్ లేకున్నా ఇబ్బందులు లేకుండా జనరేటర్లు ఉం డాలన్న ఉద్దేశంతో చర్యలు తీసుకున్నామని వర్క్‌ఆర్డర్ అయ్యిందని మరోరెండు నెలల్లో జనరేటర్లు ఏర్పాటు కానున్నాయని అటుపై రావాటర్ పికింగ్ సమస్య ఉండదన్నారు. క్వారీప్రాంత ప్రజల అభ్యర్థనను కూటమి నాయకత్వం పరిశీలించిందని దీనిపై అధికారులతో చర్చించి అమృత్ 2.0లో రూ.95కోట్లతో కోటిలింగాలపేట వద్ద మరో 20ఎంఎల్‌డీ ప్లాంట్‌వెల్స్ క్లియర్‌చేసి అక్కడి నుంచి పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు ఆదిరెడ్డి చెప్పారు. ప్రధాన మంచినీటి విభాగంలో పిల్టర్ పాయింట్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు రూ. 33 లక్షలు మంజూరయ్యాయని ఆపనులు మొదలవుతాయన్నారు. మూడుకోట్లతో ప్రధాన మంచి నీటి విభాగాన్ని ఆధునీకరించడం జరుతాదని పుష్కరగ్రాంట్‌లోచేర్చాలని నిర్ణయించామన్నారు.



ప్రధాన మంచినీటి విభాగం తనిఖీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

అక్రమంగా మట్టి తరలించిన వారిపై ఫిర్యాదు

కడియం, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వభూమిలో మట్టిని అక్రమంగా తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని చైతన్యనగర్‌కు చెందిన డా.బీఆర్ అంబేడ్కర్ దళిత వెల్ఫేర్ సొసైటీ బుధవారం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి, కడియం తహసీల్దారు కె.సునీల్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మాధవరాయుడు పాలెం పంచాయతీ పరిధిలో చైతన్యనగర్ పరిధిలో స. నెం. 10లో ఎ. 5-58 సెంట్లు ప్రభుత్వ ఆధీనంలో భూమి ఉందన్నారు. దీనిలో కొంతభూమిని 2019 జనవరి 21న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అధికారుల సమక్షంలో తమ ప్రాంతానికి సర్వమత బరియల్ గ్రౌండ్‌కు కేటాయించారన్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వభూమిలో మట్టిని అక్రమంగా గత మూడేళ్లుగా జేగురుపాడు గ్రామానికి చెందిన ఎస్.కిరణ్‌కుమార్, బి .అన్నవరం, ఎం.సూరిబాబు, ఎం.మునియ్య తరలిస్తున్నారని తెలిపారు. మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారుల చేత విచారణ జరిపించి తరలించిన మట్టికి ఖరీదు కట్టి ఆ సొమ్మును మట్టి తరలించిన నలుగురి నుంచి రికవరీ చేయించాలని కోరారు. దీనిపై గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పెదపూడి వరహాల బాబు, ప్రెసిడెంట్ ఆరుగొల్లి పెదపోశియ్య, ఉపాధ్యక్షుడు కంది గణపతి, సెక్రటరీ జిత్తుక అమృతరాజు, జాయింట్ సెక్రటరీ బెలమేర రమేష్, ట్రెజరర్ పలివెల చినబాబు, కార్యవర్గ సభ్యులు దువ్వాడ చిరంజీవి, నక్కా సాయికుమార్ ఫిర్యాదు చేశారు.



మాట్లాడుతున్న కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ ప్రశాంతి

వాట్సాప్ ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం

● కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ, జూలై23(ఆంధ్రజ్యోతి):రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వాట్సాప్ ద్వారా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్, ఇంచార్జి కమిషనర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ ఒకప్రకటన విడుదల చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు. ఇంటి పన్నులు, మురుగునీటి పారుదల, రహదారులు, ధ్రువీకరణ పత్రాలు, ట్రాఫిక్ సమస్యలు వంటి వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నేరుగా తెలియజేయడానికి ప్రత్యేక వాట్సాప్ నెంబరు 9866657600ను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ నెంబరుకు నగర, జిల్లా ప్రజలు తమపేరు, సమస్య వివరాలు, నివాస ప్రాంతం సమాచారం, సహసందేశం పంపితే, సంబంధిత శాఖలతో సమన్వయంచేసి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభంగా అందించాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోరుకొండ వ్యవసాయాధికారిగా రఘుకుమార్



కోరుకొండ, జూలై 23 (ఆంధ్ర జ్యోతి):కోరుకొండ మండల వ్యవసాయాధికారిగా ఎన్. రఘుకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఏజెన్సీ ప్రాంతంలో వీఆర్‌పురం మండలం నుంచి బదిలీపై రఘుకుమార్ కోరుకొండ మండల వ్యవసాయాధికారిగా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కోరుకొండ వ్యవసాయ సబ్ డివిజన్ ఏడీఏ బీకే మల్లికార్జున రావును మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా వ్యవసాయాధికారుల సంఘం కోశాధికారి రామతులసి, రాష్ట్ర ఏఈవో సంఘ అధ్యక్షుడు డి.వేణుమాధవరావు, గోకవరం వ్యవసాయాధికారి రాజేశ్వరి రఘుకుమార్‌కుఅభినందనలు తెలిపారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

● సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) :సమాజసేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్ తన పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రికి సమకూర్చిన రెండు వీల్‌ఛైర్లు వితరణ చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మన జీవితాల్లో జరిగే శుభ కార్యక్రమాల సందర్భంగా సమాజానికి ఉపయోగపడేలా మంచి కార్యక్రమాలు చేయాలని ఆయన కోరారు. కాశి నవీన్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుమహిళా నాయకురాళ్లు, ఆసుపత్రిఅధికారులు పాల్గొన్నారు.



వీల్‌ఛైర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

వీబీఐ అథ్లెట్ కమిషన్ సభ్యురాలిగా లలితాదేవి



రాజమహేంద్రవరంసిటీ, జూలై 23(ఆంధ్రజ్యోతి): వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అథ్లెట్ కమిషన్ సభ్యురాలిగా రాజమహేంద్రవరానికి చెందిన బీచ్ వాలీబాల్ నేషనల్ బ్రాంచ్ మెడలిస్ట్ యండమూరి లలితాదేవి ఎన్నికయ్యారు. ఈ మేరకు తూర్పుగోదావరిజిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ కే.యశ్వంత్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 21న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న యండమూరి లలితాదేవి ఎన్నిక వడం మన జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణమన్నారు. లలితాదేవిని వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎమ్మెల్యే పీవీజీఆర్ నాయుడు, కార్యదర్శి భగవాన్‌దాస్, జిల్లా చైర్మన్ పరిమివాసు, అధ్యక్షుడు రవిరాజు అభినందించారు.

బాపనమ్మ తల్లికి ఆషాడం సారె సమర్పణ

గోకవరం, జూలై 23(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామదేవత మాతృశ్రీ బాపనమ్మతల్లి అమ్మ వారికి గ్రామస్థులు బుధవారం ఆషాడం సారె సమర్పించారు. గ్రామంలో అమ్మవారికి పుట్టింటివారిగా ఉన్న కోలావారి కుటుంబం, అత్తింటి వారిగా ఉన్న యవ్వాకుల వారి కుటుంబంతో పాటు గ్రామస్థుల సహకారంతో అమ్మవారికి మహిళలు సారె సమర్పించారు.

శాకంబరిగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు

రాజానగరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఆషాడమాసం సందర్భంగా మండలంలో చక్రద్వారబంధం-సూర్యారావుపేట గ్రామ పొలిమేరల్లో జాతీయ రహదారి చెంతన కొలువుతీరిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారు బుధవారం శాకంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని అందంగా అలంకరించారు. చీర,సారెలను సమర్పించారు.

మహిళలకు వివిధ అంశాలపై పోలీసు శాఖ శిక్షణ

● డీఎస్పీ భవ్యకిషోర్

కడియం, జూలై 23(ఆంధ్రజ్యోతి): కడియపులంక పుల్లా చంటియ్య - సత్యదేవానర్సరీలో డీఎస్పీ భవ్యకిషోర్ భద్రతపై అవగాహనా కార్యక్రమం. ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో మహిళా భద్రత, సైబర్, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, పోక్సోచట్టం, ఈవ్‌టీజింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శక్తి బృందాల పనితీరును వివరించడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోలీసుశాఖ తీసుకుంటున్న చర్యలను డీఎస్పీ భవ్యకిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సత్యదేవా నర్సరీ రైతు పుల్లా పెదసత్యనారాయణ, సీఐ ఏ.వెంకటేశ్వరావు, హెచ్‌సీ చుక్కల వెంకటరమణ, పోలీసుసిబ్బంది, నర్సరీ రైతులు, కార్మికులు పాల్గొన్నారు.

పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

బిక్కవోలు, జూలై 23(ఆంధ్రజ్యోతి): పొగాకు రహిత సమా జ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని పందలపాక ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పాఠశాల అసెంబ్లీలో విద్యార్థులందరూ సామూహికంగా పొగాకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి, పొగాకు వాడకంవల్ల కలిగే అనర్థాలను గ్రామస్థులకు వివరించారు. కార్యక్రమంలో పీడీ యువరాజారెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కోనాల సత్తిరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పందలపాకలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



క్యారమ్స్ పోటీలు ప్రారంభిస్తున్న డివిజన్ అధికారి సత్యనారాయణ సాహూ

ఎల్ఐసీ క్యారమ్స్ అండ్ చెస్ పోటీలు

రాజమహేంద్రవరం సిటీ,జూలై 23(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సూర్య గార్డెన్స్‌లో ఎల్ఐసీ సౌత్ సెం ట్రల్‌జోన్ క్యారమ్స్ అండ్ చెస్ పోటీలను బుధవారం ఎల్ఐసీ రాజమండ్రి డివిజన్ అధికారి సత్యనారాయణ సాహూ ప్రారంభించారు.రెండు రోజుల పాటు పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో ఆంధ్ర ,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి 82 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని చెప్పారు. క్యారమ్స్ జాతీయ చాంపియన్ పి.నిర్మల, ప్రపంచ చాంపియన్ అపూర్వ పోటీల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు. క్యారమ్స్ అంతర్జాతీయ రిఫరీ షేక్ జలీల్, చెస్ అంతర్జాతీయ రిఫరీ జీవీ కుమార్ పర్యవేక్షణలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ పిఅండ్ఐఆర్ మేనేజరు ఎం.పూర్ణచంద్రరావు, సురేష్‌శర్మ పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు ఆషాడ సారె

బిక్కవోలు, జూలై 23(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన బిక్కవోలు వంతెనవద్ద వున్న దుర్గాభవాని అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ కార్యక్రమం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ముందుగా అమ్మవారికి గ్రామోత్సవం జరిపారు. అనంతరం 500కిలోల వివిధ రకాల తీపి పిండి వంటలు, స్వీట్లతోపాటు పసుపు, కుంకుమ, గాజులు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, చీరలు, సారెగా సమర్పించారు.



బిక్కవోలులో కనకదుర్గమ్మకు సారెగా సమర్పించిన స్వీట్లు

అభినందన సత్కార కార్యక్రమం

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోదావరి గట్టునగల వైఎంసీఏ హాల్‌లో బుధవారం వైశ్యలేడీస్ అసోసియేషన్ వారిచే తమ సభ్యులలో సంఘసేవా కార్యక్రమాలను ఉత్తమంగా నిర్వహించిన వారిని ఎంపికచేసి, వారిని సత్కరించారు. అసోసియేషన్ గ్రంధి పద్మ మాట్లాడు తూ తమ అసోసియేషన్ వివిధ సేవా కార్యక్రమాలను చా లాకాలం నుంచి నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ పాబోలు శ్రీదేవి, కోశాధికారి చన్నా శ్రీకన్య,వైస్ ప్రెసిడెంట్ భీమ సంతోషి, జాయింట్ సెక్రటరీ వాసవీ హర్షిణి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



లేడీస్ వైశ్య అసోసియేషన్ సభ్యులకు సత్కారం

బీవీ పట్టాభిరామ్‌కు ఘన నివాళి

రాజమహేంద్రవరంకల్చరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఇంద్రజాల నిలయంలో మేజిక్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో బుధవారం ప్రముఖ ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ సంస్మరణ సభ నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మెజీషియన్ ఎస్.మనోహరరావు మాట్లాడుతూ మేజిక్ రంగంలో పట్టాభిరామ్ విశేషమైన కృషిచేశారని, తన ప్రదర్శన ద్వారా, రచనల ద్వారా ఎంతో విజ్ఞానాన్ని అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెజీషియన్లు గరికపాటి శ్రీనివాస్, టీఎస్ఎన్ రాజు,కొమ్మా శ్రీనివాస్, శ్రీరాములు పాల్గొన్నారు.

ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

● మేజర్ మహమ్మద్ ఆసిఫ్

దివాన్‌చెరువు, జూలై23 (ఆంధ్రజ్యోతి): చదువుకునే వయస్సులో బాధ్యతగా వ్యవహరించాలని, ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకోవాలని 18వ ఆంధ్ర బాలుర ఎన్‌సీసీ బెటాలియన్ కమాండింగ్ అధికారి మేజర్ కె.మహమ్మద్ ఆసిఫ్ అన్నారు. దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యానికేతన్‌లో బుధవారం కెప్టెన్ మరియు హౌస్ కెప్టెన్‌ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకిత భావం, ధృడసంకల్పం ఉంటే మనకు అవసరమైనవి సాధించుకోవచ్చునని చెప్పారు. మంచి పౌరులుగా మారేందుకు నాయకత్వలక్షణాలపై పట్టుసాధించాలని చెప్పారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల కార్యదర్శి సిహెచ్. విజయప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరి భవిష్యత్‌కు వారే మార్గదర్శకులని తెలిపారు. నాయకులుగా ఎంపికైన వారితో ముఖ్యఅతిథి ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్ .మూర్తి, మేనేజర్ ఎ.ఎస్.ఎన్.మూర్తి, ప్రిన్సిపాల్ విమల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



శ్రీప్రకాష్ కెప్టెన్, హౌస్ కెప్టెన్‌లతో ముఖ్యఅతిథి ఆసిఫ్, కార్యదర్శి విజయప్రకాష్ తదితరులు

మాతృదేశ సేవకు సన్నద్ధం కావాలి

రాజానగరం, జూలై 23(ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో మాతృదేశానికి సేవలు అందించేందుకు ఎన్‌సీసీ క్యాడిట్లు సర్వసన్నద్ధంగా ఉండాలని 18వ బెటాలియన్ ఎన్ సీసీ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ మహమ్మద్ ఆసిఫ్ పిలుపునిచ్చారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ)లో రాజమహేంద్రవరం క్లస్టర్ పరిధిలోని ఎన్‌సీసీ కేడెట్‌లకు ఆపరేషన్ సింధూర్‌పై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నాదేశం మనభావన కలిగి ఉండాలన్నారు. ఆపరేషన్ సింధూర్ గురిం చి వివరిస్తూ మనదేశ త్రివిధ దళాలు చాకచక్యంగా వ్యవహరించి పాకిస్తాన్‌కు ధీటైన సమాధానం ఇచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో జీజీయూ రిజిస్ట్రార్ పీఎంఎంఎస్ శర్మ, డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ టి.జయానందకుమార్, గైట్ కళాశాల ఎన్‌సీసీ కేర్‌టేకర్ కె.భాను ప్రకాష్, రాజమహేంద్రవరం పరిధిలోని దాదాపు 200మంది ఎన్‌సీసీ క్యాడిట్లు పాల్గొన్నారు.

ఏటిగట్టుపై నుంచి ఆటో బోల్తా



సీతానగరం, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగవరంవద్ద ఏటిగట్టుపై నుంచి ఆటో బోల్తా పడింది. బుధవారం సీతానగరం, పురుషోత్తపట్నం ఏటిగట్టు రోడ్డులో సింగవరంవద్ద ఉదయం 11 గంటల సమయంలో సీతానగరం నుంచి వెళుతున్న ఆటో అదుపుతప్పి ఏటిగట్టుపై నుంచి కిందఉన్న పంట భూముల్లోకి బోల్తా కొట్టింది. ఆ సమయంలో ఆటోలో ఎవ్వరూ ప్రయాణికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆటో డ్రైవర్ మద్యంమత్తులో ఉండగా స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఏటిగట్టు నుంచి బోల్తాపడిన ఆటో నుంచి డ్రైవర్ మద్యంమత్తులో ఏటిగట్టు ఎక్కి వంగలపూడి వైపు వెళ్లిపోయినట్లు సంఘటనా స్థలం వద్ద ఉన్న కొందరు తెలిపారు.. ఆటోలో ఎవరైనా ఉంటే పెద్ద ప్రమాదమే జరిగేది. ఎందుకంటే సుమారు 10 అడుగుల ఎత్తు నుంచి దూసుకెళ్లింది.





బస్‌లు..రెడీ!



బస్ కండీషన్ పరిశీలిస్తున్న జిల్లా అధికారి

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఆగస్టు 15 నుంచి మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తున్నందున బస్సులన్నింటినీ ఫిట్‌గా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ జిల్లా అధికారి వైఎస్ఎన్.మూర్తి అన్నారు. రాజమహేంద్రవరం డిపోలోని బస్సులను బుధవారం తనిఖీ చేశారు. రోడ్డు టెస్టుల కోసం బస్సులన్నింటినీ రోడ్డుపైకి తీసుకెళ్లడం జరుగుతుందని, ఏ విధమైన సాంకేతిక సమస్యలున్నా దాన్ని వెంటనే సరిచేయిస్తామన్నారు. జిల్లాలోని నాలుగు డిపోల్లో ఆర్టీసీ బస్సుల కండీషన్ సరిచూసుకోవాలని, ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని సాంకేతిక సిబ్బందిని ఆదేశించారు.

ఏం బాబూ..అంతా ఓకేనా!



పోసిబాబు ఇంట్లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

తాళ్లపూడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : దత్తత తీసుకోవడం అంటే డబ్బులిచ్చి వదిలేయడం కాదు.. వారి యోగక్షేమాలు తెలుసుకోవడం..అవసరమైన సాయం చేయడం..ఇదీ జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట.. సీఎం చంద్రబాబు సందర్భంగా పీ4 కార్యక్రమంలో కలెక్టరు తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో చర్మకారుడు సనమండ్ర పోసిబాబు కుటుంబాన్ని దత్తత తీసుకున్న సంగతి విదితమే.ఈ మేరకు బుధవారం ఆమె పోసిబాబు నివాసానికి వెళ్లి మాట్లాడారు.. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. నివాస నిర్మాణం, ఉపాధి అవకాశం కోసం సహాయాన్ని అందించేందుకు అధికారులను ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. గృహ నిర్మాణ పనులు ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేసి అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ములపర్తి సుజాత గృహ పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ ఎస్.భాస్కరరెడ్డి, డీఈ టి.శేఖర్ బాబు,తహశీల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి, ఆర్ఐ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

జైలు భోజనం ఓకే..

ఖైదీలకు పెట్టే భోజనం ఎలా ఉంటుందో చూసే అధికారులు ఎంత మంది ఉంటారు.. ఎందుకంటే తప్పు చేశారు. . శిక్ష అనుభవిస్తున్నారని వదిలేస్తారు.. అయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీలక్ష్మి మాత్రం అలా అనుకోలేదు..బుధవారం ఆమె కేంద్ర కారాగారం, మహిళా ప్రత్యేక కారాగారాలను సందర్శించారు. నదుపాయాలను పరిశీలించారు. వారికి పెట్టే భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఖైదీలకు డీఎల్ఎస్ఏ ద్వారా కల్పించే ఉచిత న్యాయ సహాయాన్ని వివరించారు.


- రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి



కలెక్టర్‌కు చెక్ అందజేస్తున్న డ్వామా పీడీ

సాయుధ దళాలకు ఉపాధి కూలీల విరాళం

రాజమహేంద్రవరంరూరల్,జూలై 23 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలో 35,400 మంది ఉపాధి హామీ కూలీలు సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళం ఇవ్వడం జిల్లాకే గర్వకారణమని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యత్వ నమోదుకు రూ.2.20 లక్షల చెక్కు, సైనిక్ సంక్షేమ నిధికి, ఉపాధి కూలీల తరఫున సేకరించిన రూ.3.54 లక్షల చెక్కు డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వరావు అందజేశారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ కార్యకలాపాలు మరింత విస్తరించాలన్నారు. జిల్లా నీటియాజమాన్య సంస్థలో పనిచేస్తున్న 200 మంది అధికారులు, సిబ్బంది రెడ్‌క్రాస్ సొసైటీలో లైఫ్ టైం సభ్యత్వానికి రూ.2.20 లక్షలు చెల్లించినట్టు తెలిపారు. ఉపాధి జాబ్‌కార్డులు ఉన్న 35,400 మంది కూలీలు ఒక్కొక్కరు రూ.10 చొప్పున సైనిక్ సాయుధ దళాల పతక దినోత్సవ నిధికి విరాళంగా ఇచ్చిన రూ.3.54 లక్షలు సైనిక సంక్షేమ అధికారి సత్యప్రసాద్‌కు అందచేశారు. దేశభద్రత కు ప్రాణాలర్పించే సైనిక కుటుంబాల కోసం ప్రతి ఏటా డిసెంబర్ 7న నిర్వహించే పతక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటువంటి విరాళాలు సేకరించి సాయుధ పతక నిధికి జమ చేస్తారని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. కార్యక్రమం లో ఏపీడీ బి.రామ్‌ప్రసాద్, డ్వామా డీబీ వో కె.రత్నకుమారి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి సత్యప్రసాద్ పాల్గొన్నారు.



తూర్పును.. సరి..చేస్తారా!

తెరమీదకు జిల్లాల పునర్విభజన

గత ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన పార్లమెంట్ నియోజకవర్గాల వారీ జరిగిపోయింది.. హద్దులు సరిచేయలేదు.. తూర్పుగోదావరి జిల్లాలో చూస్తే గోకవరం, పెదపాడు, ద్వారకాతిరుమల మూడు మండలాలకు అసెంబ్లీ నియోజకవర్గాలు వేరు.. జిల్లాలు వేర్వేరు.. ఈ నేపథ్యంలో సమస్య ఎవరితో చెప్పుకోవాలో తెలియక ప్రజలు సతమతం అవుతున్నారు.. సరిచేయాలని డిమాండ్ చేస్తున్నారు..

- కొత్త జిల్లాలో సరిహద్దుల ఇక్కట్లు
- తూర్పున 3 మండలాలకు ఇబ్బంది
- అసెంబ్లీలు.. జిల్లాలు వేర్వేరు
- సమస్యలతో సతమతం
- ఇకనైనా సరిచేయాలని డిమాండ్
- ఏజెన్సీ జిల్లా పైనా తీవ్ర చర్చ

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాల పునర్విభజన అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది.ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా సరిహద్దులు మారే అవకాశం ఉంది. 2022లో జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లా ప్రజలు అనేక డిమాండ్లతో ఆందోళనలు చేయడం తెలిసిందే. కానీ గత వైసీపీ హడావిడిగా పార్లమెంట్ పరిధిని జిల్లాగా నిర్ణయిస్తూ జిల్లాల పునర్విభజన చేసింది. అప్పటి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాను మూడు ముక్కలు చేసింది. తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ జిల్లాలుగా విభజించింది. కొత్త తూర్పుగోదావరి జిల్లాగా రాజమండ్రి, కొవ్వూరు డివిజన్లు కలిపి ఏర్పాటు చేసింది. అయినా సమస్యలు ఎదురయ్యాయి. గోపాలపురం నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల్లో గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలను తూర్పుగోదావరి జిల్లాలో ఉంచి.. ప్రసిద్ధ వేంకటేశ్వరస్వామి దేవాలయం ద్వారకాతిరుమలను ఏలూరు జిల్లాలో కలిపారు. నాడు నియోజకవర్గ ప్రజలు సెంటిమెంట్‌గా భావించి తూర్పుగోదావరి జిల్లాలోనే ఉంచాలని డిమాండ్ చేశారు. అయినా అలాగే ఉంచేశారు. అంతేకాక కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని గోకవరం మండలాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపారు. అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పెదపూడిని కాకినాడ జిల్లాలో కలి పారు. దీనితో అయా మండలాల్లో వింత పరి స్థితి ఏర్పడింది. ఎమ్మెల్యేలు, ఎంపీ వంటి ప్రజా ప్రతినిధులు ఒక జిల్లాకు చెందిన వారు కాగా.. కలెక్టర్, ఆర్డీవో, ఇతర అధికారులంతా మరొక జిల్లాకు చెందిన వారు.ఇక్కడ సమస్యలు పరిష్కరించాలంటే ఎమ్మెల్యేలు,ఎంపీలు పొరుగు జిల్లాల అధికారుల మాట్లాడాల్సిందే. నియోజకవర్గాల పునర్విభజన జరిగితేనే కానీ ఈ సమస్య పరిష్కారం కష్టమే. ప్రస్తుతం జిల్లాల పునర్విభజన అంశం తెరమీదకు రావడంతో ఆయా సమస్యలతో సన్నద్ధమవుతున్నారు.

అంతటా అయోమయం

తూర్పుగోదావరి జిల్లాలో గోదావరికి పశ్చిమ గట్టు వైపు ఉన్న కొవ్వూరు డివిజన్, తూర్పు గట్టు వైపు ఉన్న రాజమండ్రి డివిజన్ ఉంది. కానీ ప్రజలు మొదట్లో ఈ రీజన్ తీసినా ప్రస్తుతం అలవాటయ్యారు. రాజమహేంద్రవరం జిల్లాగా, కాటన్ జిల్లాగా మార్చాలనే డిమాండ్ ఉంది. ఇక మండపేట నియోజకవర్గాన్ని అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో కలపడాన్ని అక్కడ ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యతిరేకించారు. అమలాపురంలోని కలెక్టరేట్‌కు వెళ్లాలంటే చాలా దూరం.అదే రాజమహేంద్రవరం కలెక్టరేట్‌కు రావాలంటే దగ్గర. ఇక గోపాలపురం నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో కలపాలనే ప్రచారం కొందరు చేయడం గమనార్హం. ఇక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరం, చింతూరు డివిజన్లు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలపడంతో గిరిజన ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో ప్రతిపక్షనేత హోదాలో నారా చంద్రబాబునాయుడు ఇక్కడి ఏజెన్సీ మండలాలన్నీ కలిపి ఒక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో రంపచోడవరం లేదా పోలవరం జిల్లాగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. పోలవరం ప్రత్యేక జిల్లా లేకపోతే పోలవరం ప్రాంతాన్ని రాజమహేంద్రవరంలో కలపడమే సముచితంగా ఉంటుందనే వాదన ఉంది. స్పిల్‌వే ఒకటే ఏలూరు జిల్లాలో ఉంది. ప్రధాన గోదావరి, ఎర్త్‌కమ్ రాక్‌ఫిల్ డ్యామ్, పవర్ ప్రాజెక్టు అన్నీ తూర్పు గోదావరి జిల్లా ఒడ్డువైపు ఉండడం గమనార్హం. కొత్త జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్వి భజన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెరమీదకు తేవడంతో పాటు, మంత్రుల ఉపసంఘం ఏర్పాటు చేయడం, ప్రజాభిప్రాయాలు తీసుకో వాలని స్పష్టం చేయడంతో ప్రజల్లో మళ్లీ చర్చ మొదలైంది. 2022లో కొత్త జిల్లా ఏర్పడినా కొన్ని శాఖల విభజన ఇంకా పూర్తి కాలేదు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉండడం గమనార్హం.జిల్లా పరిషత్ ఉమ్మడిగానే ఉంది.ఉద్యోగుల బదిలీ లు, పదోన్న తులు ఉమ్మడి జిల్లాల అధికా రులపై ఆధారపడాల్సి వస్తుంది.దీంతోప్రజలు మార్పులు కోరుతున్నారు.





చాగల్నాడు ఎత్తిపోతల పథకం నీటిని విడుదల చేసి పరిశీలిస్తున్న మంత్రి రవికుమార్, ఎమ్మెల్యేలు గోరంట్ల, నల్లమిల్లి, బత్తుల, రుడా చైర్మన్ బీవీఆర్

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్

రాజమహేంద్రవరం రూరల్/రాజానగరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. రాజమహేంద్రవరం రూరల్ కాతేరు సమీపంలోని చాగల్నాడు ఎత్తిపోతల పథకం నుంచి మంత్రి రవికు మార్‌తో కలిసి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బుధవారం సాగునీటిని విడు దల చేశారు. తొలుత గోదావరి నదీమ తల్లికి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి హారతులిచ్చారు. అనంతరం స్విచ్ఛాన్ చేసి నీటిని విడుదల చేశారు. మంత్రి మాట్లాడుతూ చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల్లోని రంగంపేట, కోరుకొండ, రాజానగరం మండలాల పరిధిలో 6,250 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. చాగల్నాడు మొదటి దశ నుంచి లీడింగ్ చానల్ ద్వారా కోలమూరులోని రెండో దశకు అక్కడి నుంచి మరో లీడింగ్ చానల్ ద్వారా పాలచర్లలోని మూడో దశకు చేరుకుని అక్కడి నుంచి కాలువ ద్వారా పంట పొలాలకు చేరుకుంటుందన్నారు. చాగల్నాడు ఎత్తిపోతల పథకం మొదటి దశలో ప్రస్తుతానికి ఒక పంపు మాత్రమే పనిచేస్తోందని, మిగిలిన వాటికి మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చే దిశగా చర్యలు చేపడ తామన్నారు.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ చాగల్నాడు ఆయకట్టు పరిధిలోని చివరి ఎకరాకు సాగునీరందించాలన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ బీవీఆర్.చౌదరి, జలవనరులశాఖ ఈఈ కె.వెంకటేశ్వరరావు, డీఈ పి.పురుషోత్తం దొర, ఏఈ పి.సత్యనారాయణ, కాలువ చైర్మన్ అబ్బిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మళ్లీ వరద గోదారి

గోదావరికి మళ్లీ వరదొచ్చింది.. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో అంతకంతకూ పెరుగుతుంది.. ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ మేరకు ధవళేశ్వరం బ్యారేజీ నుంచి బుధవారం 2.38 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. 8



అధికంగా యూరియా వాడొద్దు

'పొలం పిలుస్తోంది'లో జిల్లా వ్యవసాయాధికారి మాధవరావు



రైతులకు సూచనలు చేస్తున్న మాధవరావు

నిడదవోలు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లా రైతాంగం విచక్షణారహితంగా అధిక మొత్తంలో యూరియా వాడుతున్నారని.. దీని వల్ల పంటకు లాభం కంటే నష్టమే ఎక్కువ చేకూరుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఎస్. మాధవరావు అన్నారు. నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.ఖరీఫ్‌లో వరి పంటకు 75 కిలోల యూరియా సరిపోతుందని దీనిని మూడు దఫాలుగా వేసుకోవాలన్నారు. కానీ రైతులు వరి చేలల్లో నీరు ఉన్నప్పుడు యూరియా వేయడం ద్వారా అధికశాతం ఆవిరి రూపంలో, నీటి ద్వారా వృథాగా పోతుందన్నారు. యూరియాను బురదలో మాత్రమే చల్లి 24 గంటల తరువాతే నీరు పెట్టుకోవాలన్నారు. పశువుల పెంట, పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువుల వంటి ఎరువులు వాడి యూరియా వినియోగం తగ్గించుకుంటే పంట ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని తెలిపారు. ప్రతి రైతు తమ పంటను ఈ పంట నందు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాస్,మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణపై మాట్లాడుతున్న జేసీ

'ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి'

రంగంపేట, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : ఏడీబీ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టాలని జేసీ చిన్నరాముడు ఆదేశించారు.రంగంపేట తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏడీబీ రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం సంబంధిత కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులు, ఆర్అండ్‌బీ అధికారులతో సమీక్షించారు.అనంతరం పెదరాయవరం, రంగంపేట గ్రామాల్లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులు ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్,ఆర్అండ్‌బీ అధి కారులు, రంగంపేట, రాజానగరం తహశీల్దార్లు కె.అనసూయ దేవి పాల్గొన్నారు.

ప్రతి రైతుకు వ్యవసాయ కనెక్షన్ 8

ఆగస్టు 6,7 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరంలో ఆగస్టు 6,7 తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు నిర్వహించడానికి అన్ని చర్యలు చేపడుతున్నామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని సీపీఐ కార్యాలయంలో 31వ నగర మహాసభ జట్టు లేబర్ యూనియన్ అధ్యక్షుడు కూండ్రపు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కమ్యూనిస్టులకు కంచుకోట రాజమహేంద్రవరం అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.రాజమహేంద్రవరం నగర కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నౌరోజీ, నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.



అల ఆనందపురం!

స్పందించారు.. పెంచారు

మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పురపాలక శాఖ మంత్రి నారాయణ స్పందించి వేతనాల పెంపుదలకు అంగీకరించారు. కేటగిరి-1 అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలను రూ. 21,500 నుంచి రూ24,500కు, కేటగిరీ-2లో 18,500 నుంచి 21,500కి, కేటగిరి-3లో 15,000 నుంచి 18,500కి పెంచారు. వేతనాల పెంపు వల్ల కలిగే అదనపు భారాన్ని ఆయా కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు తమ నిధులు నుంచి భరించాల్సి ఉంటుంది.

పుర కార్మికుల జీతాలు పెంపు

- 20 ఏళ్ల తరువాత పెంపుదల
- ఒక్కొక్కరికి రూ.3,500 లబ్ధి
- 730 మంది కార్మికుల ఆనందం
- అవుట్‌సోర్సింగ్ వర్కర్ల హర్షం
- మరో హామీ నెరవేర్చిన సర్కారు

పట్టణాలు, నగరాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సహా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. మూడు కేటగిరిల్లో ఉన్న వర్కర్ల వేతనాలను రూ.3,500 చొప్పున పెంచి జీవో జారీ చేయడంపై కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

(పిఠాపురం-ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర పంచాయతీల్లో కీలకమైన ఇంజనీరింగ్ విభాగంతోపాటు వాటర్ వర్క్స్, వీధి దీపాల నిర్వహణ, కంప్యూటర్ విభాగాల్లో అవుట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నారు. ఈ విభాగాల్లో రెగ్యులర్ ఉద్యోగుల కంటే వీరి సంఖ్యే అధికం. తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్ తదితర అంశాలపై ప్రజలకు మెరుగైన సేవలందడంలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారు. కొంతకాలంగా వీరి వేతనాలు పెరగలేదు. పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచినా ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న వారి వేతనాలను గత వైసీపీ ప్రభుత్వం పెంచలేదు. తమ వేతనాలు పెంచాలంటూ వీరు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం కూటమి నాయకులు గత ఎన్నికల సమయంలో వీరి వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత జీతాల పెంపుతోపాటు ఇతర డిమాండ్లపై తగిన స్పందన లభించకపోవడంతో ఇటీవల ఆందోళనబాట పట్టారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఇంజనీరింగ్ వర్కర్లు పిఠాపురంలో భారీ ప్రదర్శన జరపడంతోపాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్యాంపు కార్యాలయంలో వినతిపత్రాలు అందించారు.

మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు

అప్కాస్ (ఏపీ అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్) పై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం వీరి డిమాండ్లను పరిశీలించి వేతనాలు పెంచాలని సిఫారసు చేసింది. దీనికి ప్రభుత్వం అంగీకరించి ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న నాన్ పీహెచ్ వర్కర్లకు తదుపరి కేటగిరి వేతనాలు వర్తింపజేయడం ద్వారా రూ.3,500 వరకూ పెంపుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం ఇంజనీరింగ్‌తో సహా వివిధ విభాగాల్లో ఉన్న మూడు కేటగిరీల నాన్ పీహెచ్ వర్కర్లకు వేతనాల పెంచడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు.

730 మంది కార్మికులు

కాకినాడ జిల్లాలో కాకినాడ కార్పొరేషన్, పిఠాపురం, పెద్దాపురం, తుని, సామర్లకోట మునిసిపాలిటీలు, గొల్లప్రోలు, ఏలేశ్వరం నగర పంచాయతీలు, తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలు మునిసిపాలిటీలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, రామచంద్రపురం, మండపేట మునిసిపాలిటీలు, ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న సుమారు 730 మందికి పైగా అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనపెంపు ప్రయోజనం లభిస్తుందని యూనియన్ ప్రతినిధులు చెబుతున్నారు. సుదీర్ఘకాలంగా తాము కోరుతున్న వేతనాల పెంపును ప్రభుత్వం అంగీకరించడంతో ఆనందోత్సాలు వ్యక్తంచేస్తూ స్వీట్లు పంచుకున్నారు.



రాజమహేంద్రవరంలో బుధవారం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్మికులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కూటమి ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ పిఠాపురంలోని జిల్లా ప్రతినిధులు సీహెచ్ సురేష్‌కుమార్, చిన్నారి సురేష్ తదితరులు తెలిపారు. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న తమ కష్టాన్ని కూటమి ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. ఇక రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఇంజనీరింగ్ వర్కర్లు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును కలిసి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అవుట్ సోర్సింగ్ మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్లు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమాదుల ఏసుబాబు, సహాయ కార్యదర్శి బుంగ యేసురాజు, జిల్లా అధ్యక్షుడు కొటాని ముకుందరాం, నగర అధ్యక్షుడు సిరిక ప్రసాద్, కార్యదర్శి బాలభవాని కుమార్, ఉపాధ్యక్షుడు బి సాయి.. సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. గత వైసీపీలో ఎన్ని ఆందోళనలు చేసినా ఎవరు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం తమ డిమాండ్లను గౌరవించి వేతనాలు పెంచడం ఆనందంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో 13వేల మంది కార్మికులు ప్రయోజనం పొందారని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. కాగా మండపేటలోనూ సీఎంకు పాలాభిషేకం చేశారు.

20 ఏళ్ల కల తీరింది..



20 ఏళ్లుగా ఏ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదు. ఇంజనీరింగ్, నాన్ పీహెచ్ సిబ్బంది ప్రత్యేక జీవోగాని వేతనాలు పెంపుదల చేపట్టలేదు. తొలిసారి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖలో గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక జివో ద్వారా జీతాలు పెంచింది. అందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సంక్షేమ పథకాలు అమలుచేయాలి.

- పెదపాటి గురునాథ్, మునిసిపల్ ఇంజనీరింగ్ సంఘు రాష్ట్ర సలహాదారుడు, కొవ్వూరు



కాటన్ బ్యారేజ్ నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరద నీరు

పెరుగుతున్న గోదావరి ఉధృతి

● 2.38లక్షలు క్యూసెక్కులు సముద్రంలోకి

ధవళేశ్వరం, జూలై 23 (ఆంధ్రజ్యోతి):గత కొద్దిరోజులుగా ప్రశాంతంగా ప్రవహిస్తున్న గోదావరి విస్తార వర్షాలు కారణంగా వాగులు, వంకలు పొంగి కలుస్తూ ఉండటంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద నీటిమట్టం పెరుగుతూ ఉండటంతో కాటన్ బ్యారేజ్ మొత్తం 175 గేట్లను అరమీటరు మేర పైకి ఎత్తి 2,38,886క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో ధవళేశ్వరంవద్ద నీటిమట్టం10.90 అడుగులుగా నమోదైంది. డెల్టా పరిధిలో కురుస్తున్న వర్షాలు కారణంగా డెల్టా కాలువలకు సాగునీటి విడుదలను తగ్గించారు. తూర్పుడెల్టాకు 3800క్యూసెక్కులు, మధ్యడెల్టాకు 2100 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 4700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతూ బుధవారం సాయంత్రానికి 20 అడుగులకు చేరుకుంది.

గ్రామ దేవత తుమ్మాలమ్మ తల్లికి ఆషాడం సారె

తాళ్లపూడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేగేశ్వరపు రం గ్రామదేవత తుమ్మాలమ్మతల్లి అమ్మవారికి పుట్టింటి వారైన మారిశెట్టి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఆషాడం సారెను సమర్పిం చారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్థులు బాజా భజంత్రీలతో, బాణాసంచాతో గ్రామోత్సవంగా మహిళలు పూలూ, పండ్లు, మిఠాయిలు, కొత్త చీరలతో పసుపు కుంకాలతో అమ్మవారికి నివేదించారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రతి అన్నదాతకు వ్యవసాయ కనెక్షన్

» పుష్కరాలకు ఇప్పటి నుంచే సిద్ధం

» మంత్రి గొట్టిపాటి రవికుమార్

రాజమహేంద్రవరం, జూలై23(ఆంధ్రజ్యోతి): దరఖాస్తు చేసుకున్న ప్రతి అన్నదాతకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే విద్యుత్‌శాఖ సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోటల్టేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త సబ్‌స్టేషన్లను నిర్మిస్తున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో విద్యుత్ శాఖ నిర్వీర్యమైందన్నారు. శాఖపై కొందరు వదంతులు సృష్టించి గందరగోళానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 75వేల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చామని, రైతులపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని తెలిపారు. విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేయడానికి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమిస్తామన్నారు. పారిశ్రామిక, వ్యాపార ప్రాంతాల్లో వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై వెంటనే స్పందించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. శాఖాపరంగా, నిర్వహణలో ఏదైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి ప్రయత్నిస్తానని అధికారులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎస్ఈ తిలక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం గ్రామాలు ఇవే..

కొవ్వూరు, జూలై23(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణ, మండలంలోని 5 గ్రామాలకు రేపు వార్షిక మరమ్మతుల కారణంగా (ట్రీ కటింగ్) విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నిడదవోలు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.నారాయణ అప్పారావు తెలిపారు. కొవ్వూరు పట్టణంలోని 33/11 కెవీ సబ్‌స్టేషన్, మహా పుష్కరం పరిధిలోని అన్ని ఫీడర్‌లలో వార్షిక మరమ్మతుల కారణంగా ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. దీంతో 11కేవీ రైల్వేస్టేషన్ ఫీడర్, బస్టాండ్, శ్రీనివాసపురం, గోదావరి బండ్, అవంతీ, జూనియర్‌కాలేజ్, రౌండ్ రామాలయం, ఎస్‌బీఐ, వ్యవసాయ ఫీడర్‌లకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. దీంతో కొవ్వూరు పట్టణం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వ్యవసాయానికి ఉదయం 4 నుంచి 9, మధ్యాహ్నం 2 నుంచి 6గంటల వరకు సరఫరా అందజేస్తామని ఏఈ డి.జగదీశ్వరరావు తెలిపారు.

మండలంలో..

అదేవిధంగా 33/11కెవి ఆరికిరేవుల, కుమారదేవం, దొమ్మేరు సబ్‌స్టేషన్‌లలో వార్షిక మరమ్మతుల కారణంగా ఆరికిరేవుల, కుమారదేవం, చిడిపి, కాపవరం, దొమ్మేరు, పెనకనమెట్ట గ్రామాలకు ఈనెల 25వ తేదీన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు. వ్యసాయానికి ఉదయం 4నుంచి 9, మధ్యాహ్నం 2 నుంచి 6 గంటల వరకు సరఫరా చేస్తామన్నారు. ఈ అసౌకర్యానికి ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

నిడదవోలులో...

నిడదవోలు: నిడదవోలు పట్టణంలోని బసివిరెడ్డిపేట సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎస్.నారాయణ అప్పారావు తెలిపారు. వారఫ్‌రోడ్డు ఫీడర్‌లో చెట్ల నరికివేత వల్ల నిడదవోలు మండలం సమిశ్రగూడెం అట్లపాడు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

నల్లజర్లలో...

నల్లజర్ల: అనంతపల్లి, తెలికిచర్ల, సంజీవపురం, పోతినీడుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వ్యవసాయ విద్యుత్(త్రీఫేజ్) సప్లై ఉదయం 4గంటల నుంచి 8గంటల వరకు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 6గంటల వరకు ఇస్తారన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

చాగల్లులో..

చాగల్లు: మండల కేంద్రమైన చాగల్లు, గౌరిపట్నం ఫీడర్లు మరమ్మతులు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని చాగల్లు, నెలటూరు, అమ్మిగుంట, మీనా నగరం, ఎస్.ముప్పవరం, నందిగంపాడు, కుంకుడుమెల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. నిడదవోలు సబ్‌స్టేషన్ మెయింటెన్సు కోసం బ్రాహ్మణగూడెం, దారవరం, గరప్పాడు గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

స్వాతంత్ర్య సమరయోధుల జయంతి

బిక్కవోలు, జూలై 23(ఆంధ్రజ్యోతి): మెళ్లూరు ఉన్నతపాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధులైన చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌ల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వీరి చిత్రపటాలకు జీహెచ్ ఎంజి. లక్ష్మి పూలమాలలువేసి నివాళులర్పించారు.



సంగాయిగూడెంలో తొలిఅడుగు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు

కూటమి ప్రభుత్వంతో సర్వతోముఖాభివృద్ధి

● సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యేలు మద్దిపాటి, ముప్పిడి

దేవరపల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. మండలంలోని సంగాయిగూడెం, యాదవోలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలోని చేసిన అభివృద్ధిని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈసందర్భంగా మద్దిపాటి మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో 70కోట్లతో పలుఅభివృద్ధి కార్యక్రమాలు చేపటామన్నారు. మరో 100 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. యాదవోలులో నిమ్మకాయల ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు, కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాక రామకృష్ణ విద్యుత్ షాక్‌తో మృతి చెందటంతో ఆయన కుటుంబానికి విద్యుత్‌శాఖ ద్వారా మంజూరైన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే చిన్నాయిగూడెం, సంగాయిగూడెం, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ముందుగా సంగాయి గూడెం, యాదవోలు గ్రామాల్లోని ఎన్‌టీఆర్, వంగావీటి మోహనరంగ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంగాయిగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షులు యద్దనపూడి రవీంద్ర, టీడీపీ నాయకులు కరుటూరి శ్రీనివాస్, కుసులూరి శ్రీనివాస్, దోనెల్లి గంగాధరరావు, జంపనబోయిన బ్రహ్మరాజు, యాదవోలు గ్రామ టీడీపీ అధ్యక్షులు యర్రగొల్ల అంజిబాబు, టీడీపీ నాయకులు నుదురుమాటి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ మద్దిపాటి నాగకోమలి, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

తాళ్లపూడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాగోలపల్లి, పోచవరం, తుపాకులగూడెం గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ముందుగా గ్రామంలోని ఎన్టీర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం పోచవరంలో నాయకులు అనపర్తి ప్రసాద్, రాగోల పల్లి, తుపాకులగుడెంలో చలపాటి ప్రకాష్‌ల ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలసి గ్రామంలో పర్యటించారు. వేగేశ్వరపురంలో ఎమ్మెల్యే తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు.



గ్రామస్థులకు కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

'జిల్లా గ్రంథాలయ సంస్థలో 48 పోస్టులు భర్తీ చేయాలి'



విలేఖర్లతో మాట్లాడుతున్న శేఖర్‌బాబు

దేవరపల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి): జిల్లా గ్రంథాలయ సంస్థలో 48 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు పేర్కొన్నారు. దేవరపల్లిశాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థలో 129 పోస్టులకుగానూ 59మంది సిబ్బంది, 22మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. 48మంది సిబ్బందిని నియమించాల్సి ఉందన్నారు. జిలాలో 19కోట్లు సెస్ బకాయిలు రావాల్సి ఉందన్నారు. దేవరపల్లిశాఖ గ్రంథాలయంలో 2024-25 వార్షిక తనిఖీ చేశామని, రికార్డులన్నీ సక్రమంగానే ఉన్నాయని ఆయన సంతృప్తి వ్యక్తంచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లిశాఖ గ్రంథాలయ అధికారి వి.సత్యనారాయణ, యర్నగూడెంశాఖ గ్రంథాలయ అధికారి అనిత పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

● డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమంపై అవగాహన

పెరవలి, జూలై 23(ఆంధ్రజ్యోతి): డెంగ్యూ వ్యాధి రాకుండాచెక్, క్లీన్, కవర్ పద్ధతిని పాటించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ముక్కామల గ్రామంలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద జాతీయ డెంగ్యూ మాసోత్సవం కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ డాక్టర్ ఆర్ఎస్ఎస్‌వీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు తమ సంతానాన్ని ఉత్పత్తి చేయడానికి అనువైన కాలమన్నారు. అందువల్ల గృహాలలో ఉండే పాత ఫ్రిజ్ వెనుక ఉండే వేస్ట్ వాటర్ కంటైనర్‌లోని నీటిని గృహాల ఆవరణలో ఉండే నిరుపయోగ సామగ్రిలో ఉన్న నీటిని ఎప్పటికపుడు తొలగించాలన్నారు. కార్యక్రమంలో తణుకు ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ యు .రాజేష్ పాల్గొన్నారు.



జాతీయ డెంగ్యూ మాసోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పార్టీకి పెద్దదిక్కును కోల్పోయాం: ఎమ్మెల్యే మద్దిపాటి

గోపాలపురం, జూలై23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి గోపాలపురంలో పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే పార్టీ సీనియర్ నాయకుడు పాలెంపాటి రాజయ్య మృతితో పార్టీ పెద్దదిక్కును కోల్పోయిందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. వయోభారం కారణంగా గోపాలపురం పట్టణానికి చెంది న టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు పాలెంపాటి రాజయ్య ఇటీవలే కన్నుముశారని అన్నారు. టీడీపీ ఆవిర్భాంనుంచి తాను క్రియా శీలకంగా ఉంటూ పార్టీ పటిష్ట తకు అహర్నిశలు పనిచేశారని అన్నారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఆయన కుమారులు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరి స్తారని అన్నారు. మద్దిపాటి రాజేశ్, పాలెంపాటి శ్రీను, మద్దిపాటి గంగరాజు, మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, జ్యేష్ట శ్రీధర్, గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు భూరెడ్డి శ్రీనివాస్, కుందుల నారాయణరావు, ఏఎంసీ డైరెక్టర్ కూనపం ప్రసాద్‌బాబు, సీనియర్ నాయకులు తానేటి రాఘవులు, జ్యేష్ట శ్రీధర్, ఈలి శరత్‌బాబు, సాలి రేగులయ్య, దాసరి రవి, కొడవటి చినవెంకటేశ్వరరావు, కొడవటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



రాజయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి

మోటారుసైకిళ్ల దొంగతనం కేసులో ఇద్దరికి రెండేళ్లు జైలు

కొవ్వూరు, జూలై23(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణంలో వేర్వేరు దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులకు నేరం రుజువు కావడంతో రెండు సంవత్సరాలు జైలుశిక్ష విధించినట్లు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం రాజమహేంద్రవరంనకు చెందిన తెల్లంశెట్టి సాయిబార్గవ్, నేతల వివేక్‌లు 2024లో పట్టణంలో రెండు మోటారుసైకిల్లు దొంగతనానికి పాల్పడ్డారు. దీనిపై అప్పటి ఎస్ఐ కె.జగన్మోహనరావు కేసు నమోదు చేసి ఇద్దరినీ అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. బుధవారం కొవ్వూరు రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఇద్దరికీ రెండు సంవత్సరాలు సాధారణ జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి తీర్పు చెప్పారు. ఈ కేసు విచారణలో ప్రాసిక్యూషన్ తరపున డి.బాబూరావు తన వాదనను వినిపించగా, సీఐ పి.విశ్వం, ఎస్ఐ కె.జగన్మోహనరావు, కోర్టు కానిస్టేబుల్ వి.హరిలు ప్రాసిక్యూషన్ తరపున సహకరించినట్లు సీఐ తెలిపారు.

ముగిసిన పౌరాణిక విద్వత్ రజతోత్సవ సభలు



పురాణ ప్రవచనాలు అందజేస్తున్న పండితులు

కొవ్వూరు, జూలై 23(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు పట్టణంలోని ఆంధ్రగీర్వాణ విద్యాపీఠంలోని సంస్కృత కళాశాల ప్రాంగణంలో గతమూడు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీమల్లాది రామకృష్ణ విద్వన్మహాగ్నిచిత్ స్మారక పౌరాణిక విద్వత్ రజతోత్సవ సభలు ముగిశాయి. బుధవారం సంస్థ ఉపాధ్యక్షుడు మల్లాది వీరరాఘవశర్మ ఆధ్వర్యంలో గురువందనం సమర్పించారు. అనంతరం రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన పండితులు పురాణ ప్రవచనాలు అందజేశారు. మల్లాది వీరరాఘవశర్మ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో 24 సమ్మేళనాలను విజయవంతంగా నిర్వహించామన్నారు. రజతోత్సవ సభ, మల్లాది చంద్రశేఖరశాస్త్రి శత జయంతి మహాసభలను కొవ్వూరులో ఏర్పాటుచేశామన్నారు. ఈ సభలకు విచ్చేసిన పండితులకు శ్రీ రామానంద గౌడీయమఠంలో వసతి ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో దోర్బల ప్రభాకరశర్మ, ఇనుగంటి ఉమారామారావు, వి.రామశాస్త్రి, విశ్వనాథ గోపాలకృష్ణ, విరాల వెంకట్రామశాస్త్రి, ఎం.ప్రభాకరశర్మ, రాజేశ్వరశర్మ, కొండూరి కోటేశ్వరశర్మ, గౌరీభట్ల బాలముకుందశర్మ, బాచంపల్లి సంతోష కుమారశర్మ, జి.ప్రభాకరశర్మ, గుళ్లపల్లి శ్రీరామశర్మ, ములుకుట్ల విశ్వనాథశర్మ, కలప్పా శివరామశాస్త్రి, దోర్బల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

'సౌండ్, లైటింగ్ సిబ్బందికి బీమా సౌకర్యాలు ఉండాలి'

తాళ్లపూడి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నిరంతరం కరెంటుతో సంబంధం కలిగిన సంస్థల్లో పని చేస్తున్న కార్మిక సిబ్బంది కానీ యాజమాన్యం కానీ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ బీమా సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. తాళ్లపూడి, గోపాలపురం, పోలవరం మండలాల సౌండ్, లైటింగ్, డెకరేషన్, సప్లైయి కంపెనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రావిపాటి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి సమాజంలో నిత్యావసరాలుగా మారిన లైటింగ్, డెకరేషన్, సౌండ్ సిస్టమ్, సప్లైయి కంపెనీల నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి ఖాతాదారుల నుంచి మంచిపేరు సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జనసేన మండలాధ్యక్షుడు గంటా కృష్ణ, సంస్థ అధ్యక్షుడు కొండే వెంకట రమణ, డివి, రామబ్రహ్మం, రామకృష్ణ, రమణ, కృష్ణంరాజు, గోపి కృష్ణ, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

నిడదవోలు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : నిడదవోలు పట్టణంలో ఉన్న బాలా త్రిపుర సుందరి సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మాసశివరాత్రి సందర్భంగా విశేషపూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాకుళపు లక్ష్మీ నరసింహశాస్త్రి, అభిరామ్‌శర్మల ఆధ్వర్యంలో విశేష పూజలు అభిషేకా లు నిర్వహించారు. ఉదయం నుంచి గణపతి పూజలు, స్వామి వారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. సోమేశ్వరస్వామికి నిర్వహించిన లక్ష బిల్వార్చనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాసశివరాత్రి సందర్భంగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఇఓ సోమాల శివ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



నిడదవోలు సోమేశ్వరస్వామి ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా విశేష పూజలందుకున్న స్వామి అమ్మవారు

గోతులు పూడ్చిన ఆర్‌అండ్‌బీ అధికారులు



చంద్రవరం, వాడపల్లి రోడ్డు గోతులు పూడ్చిన దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చాగల్లు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): దారవరం, వాడపల్లి రోడ్డుపై ఆంధ్రజ్యోతిలో ఈనెల 18వ తేదీన జారితే అంతే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. దారుణంగా దెబ్బతిని పెద్దగా గోతులు పడినచోట్ల, బురదగా ఉన్న బూసి కాలువ సమీపంలో చదువేసి గోతులు పూ డ్చారు. దీంతో రోడ్డు పరిస్థితి మెరుగుప డటంతో స్కూల్ బస్సులు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బంది తప్పింది. చంద్రవరం, పరిసర గ్రామాల రైతులు తాత్కాలికంగా చేపట్టిన పనుల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో రోడ్డును అభివృద్ధి చేయాలని వారు కోరారు.

కనకదుర్గమ్మకు ఆషాడ సారె

బిక్కవోలు, జూలై 23(ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన బిక్కవోలు వంతెనవద్ద వున్న దుర్గాభవాని అమ్మవారికి ఆషాడ సారె సమర్పణ కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ముందుగా అమ్మవారికి గ్రామోత్సవం జరిపారు.

చురుగ్గా కల్వర్టు పనులు

గోపాలపురం, జూలై23 (ఆంధ్రజ్యోతి): గోపాలపురం శ్రీనక్కిర్ల మ్మ, సోమాలమ్మ అమ్మవారి ఆలయంవద్ద ఆర్‌అండ్‌బీ రహదారి పై కల్వర్టు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. పన్నెండున్నర మీటర్ల వెడల్పు, 7మీటర్ల పొడవు, నిర్మించే ఈ కల్వర్టు నిర్మాణానికి రూ.37లక్షల ఆర్‌అండ్‌బీ నిధులు మంజూరయ్యాయి. దీంతో ఈ నిర్మాణం పూర్తయితే ఎగువ ప్రాంతం నుంచి వచ్చి ప్రవహించే వరదనీటి ప్రవాహం దిగువ ప్రాంతానికి సులభంగా ప్రవహించి ముంపుబారిన పడకుండా ఉంటుంది.

గోపాలమిత్రలను పశుసంవర్ధక శాఖలో విలీనం చేయాలి

● మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన గోపాలమిత్ర బృందం

నల్లజర్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): పశుగణాభివృద్ధి సంస్థను అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఏర్పాటు చేసి రాష్ట్రంలో గోపాలమిత్రలను నియమించారని గత 25 సంవత్సరాలుగా పశుసేవలు అందిస్తున్నామని మమ్ములను పశు సంవర్ధక శాఖలో విలీనంచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ సభ్యులు, పశుసంవర్ధకశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని కలిసి వినతి పత్రం అందిం చారు. బుధవారం టీడీపీ సీనియర్ నాయకులు సుంకర ప్రతాప్ ఆధ్వర్యంలో వెలగపూడి సచివాలయంవద్ద మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామనౌకరులను వీఆర్ఏ, వీఆర్‌వోలుగా నియమించిన జీవో ప్రకారం తమను రైతు సేవాకేంద్రాల్లో పనిచేస్తున్న ఏహెచ్‌ఏలతోపాటు సమాన వేతనం కల్పించాలని కోరారు. ప్రతి గోపాలమిత్రకు పీఎఫ్, ఈఎస్ఐ, జీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలని మంత్రిని వేడుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో గోపాలమిత్ర నాయకుడు తాతిన చైతన్య, అనంతపల్లి టీడీపీ అధ్యక్షుడు విప్పిలి శ్రీనివాస్, మాజీ సొసైటీ డైరెక్టర్ గెడ్డపు సూర్యనారాయణ, గోపాలమిత్ర యునియన్ సభ్యులు పాల్గొన్నారు.



మంత్రి అచ్చెన్నాయుడు కలిసి వినతి పత్రం అందిస్తున్న గోపాలమిత్ర సభ్యులు

పేదరిక నిర్మూలన కోసం పీ4 కార్యక్రమం

గోపాలపురం, జూలై23 (ఆంధ్రజ్యోతి): పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పీ4 గోపాలపురం పట్టణ ప్రత్యేకాధికారి జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. పీ4పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బంగారు కుటుంబాల ఎంపికలో భాగంగా మార్గదర్శులు తీసుకోవాల్సిన విధి విధానాలపై వివరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.



మార్గదర్శులకు సూచనలు ఇస్తున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు